

# ఖమ్మంలో వందే భారత్ రైలుపై దాడి


వివరాలు మెయిన్ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 05, ఫిబ్రవరి 2023 16 పేజీలు



# ఆశల పల్లకిలో..

రాష్ట్ర బడ్జెట్‌పై ఆశలెన్నో..

ఊరిస్తున్న సంక్షేమ పథకాలు

దళిత బంధుపై బోలెడు ఆశలు

సబ్సిడీ గొర్రెల పథకంపై గొల్ల కురుమల ఆసక్తి

కేసీఆర్ ఇళ్ల కొరకు ఎదురుచూపులు

నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించే అవకాశాలు

**ఖమ్మం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రజలను ఊరిస్తున్నాయి. ఈ సంక్షేమ పథకాల అమలు ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తున్నాయి. దీంతో వాటి అమలుపై ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. మరొక వైపు ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుతుండడంతో పాటు సోమవారం రాష్ట్ర బడ్జెట్ కూడా ప్రవేశపెడుతున్న క్రమంలో సంక్షేమ పథకాలపై ప్రజల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. ఎన్నికలకు ముందు ప్రవేశపెడుతున్న ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం పలు వర్గాలకు తీపి కబురు చెబుతుందన్న ఆశాభావం సర్వత్రా వ్యక్తమవుతుంది.







2 లో..



## జీవో నెం. 58,59 దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 59,59 కింద వచ్చిన దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను శనివారం ఆదేశించారు. హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జీవో నెం. 58,59పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు.

16లో..




16లో..

## నేరగాళ్ళపై ఉపయోగించే ప్రివెంటీవ్ డిటెన్షన్ యాక్ట్ పకడ్బందీగా అమలు చేయాలి

రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్

వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ అధికారులకు ఆదేశాలు





16లో..

## స్థలాల క్రమబద్ధీకరణకు అవకాశం

లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్



16లో..

## పోడు భూముల పట్టాల పంపిణీ విషయంలో జాప్యమెందుకు?

సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీ సాక్షిగా గళమెత్తిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

## ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్ అనుదీప్



16లో..

# ఆశల పల్లకిలో

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లాలో వేల సంఖ్యలో లబ్ధిదారులు దళిత బంధు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, సబ్సిడీ గొర్రెల ప ంపిణీ పథకాలపై ఆశలు పెట్టుకున్నారు. ఈ మూడు స ంక్షేమ పథకాలు రేపు, మాపు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేయడం తప్ప ఆచరణలో ఎక్కడా అమలు జరగడం లేదు. ప్రభుత్వ సమాచారం ప్రకారం కీలకమైన ఈ మూడు సంక్షేమ పథకాల అమలును ఫిబ్రవరి నెలలో అమలు చేసేందుకు కసరత్తు చేసు_న్నట్లు సమాచారం. ఫిబ్రవరి నెలలో జరగకపోతే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ సంక్షేమ పథకాలు అమలు కావచ్చని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం ప్రభుత్వం చేస్తుందని ప్రచారం జరిగినా ఆ తరువాత రూ. 3 లక్షలు అందజేస్తామని పేర్కొంది. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు కెసిఆర్ ఇళ్ల పథకం మార్గదర్శకాలను రూపొందించడంపై ప్రభుత్వం గత ఏడాది కాలంగా కసరత్తు చేస్తుంది. కెసిఆర్ ఇళ్ల పథకం మార్గదర్శకాలను ఎప్పుడు ఖరారు చేస్తారా అనేది ఆసక్తిగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకంపై పేద కుటుంబాలు చాలా ఆశలు పెట్టుకున్నారు. ఆర్థిక సంవత్సరంలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 1500 దళిత బంధు యూనిట్‌లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ యూనిట్లకు ఆర్థిక సహాయం చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు కూడా చేశారు. ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి చివరి నాటికి మూడు దశల్లో దళిత బంధు పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. గత ఏడాది అక్టోబర్‌లో మొదటి విడతలో 500 మంది లబ్ధిదారులను ఎంపిక చేయాలని నిర్ణయించారు. ఆ తరువాత ఈ ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా పథకం మార్గదర్శకాలలో మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో దళిత బంధు కింద లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా ఆగిపోయింది. మరో రెండు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తోంది. ఈలోపు ప్రతి నియోజకవర్గంలో 1500 మంది లబ్ధిదారులకు దళితబంధుకు ఒకేసారి ఎంపిక చేయడం అసాధ్యంగా కనిపిస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 8 వేల దళిత బంధు యూనిట్లు జిల్లాకు మంజూరు కావాల్సి ఉంది. ఈ పథకంపై దళిత కుటుంబాలు కొండంత ఆశలు పెట్టుకున్నారు. సబ్సిడీ గొర్రెల పథకం రెండవ విడత అమలు కొరకు జిల్లాలో దాదాపు 10 వేల మంది గొల్ల కురుమలు ఎదురుచూస్తున్నారు. అదిగో పథకం అమలు అంటూ ప్రతి నెల ప్రచారం జరుగుతున్నా ఆచరణలో మాత్రం సబ్సిడీ గొర్రెల పథకం అమలు జరగడం లేదు. ఇదిలా ఉండగా రెండవ విడతలో యూనిట్ విలువ రూ. 1.25 లక్షలు నుండి రూ. 1.75 లక్షలకు పెంచారు. 75 శాతం సబ్సిడీ కింద యూనిట్‌కు ప్రభుత్వం రూ. 1,31,250 చెల్లిస్తుంది. రూ. 43,750 లబ్ధిదారుడి వాటాగా ప్రభుత్వం నిర్ణయించింది. చాలా వరకు అర్హులైన లబ్ధిదారుల నుండి బ్యాంకు డిడిలను కూడా తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు ప్రతి నెలా సబ్సిడీ గొర్రెల పథకంపై ప్రకటనలు చేయడం తప్ప అమలు చేయడం లేదు. జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో గొల్ల, కురుమలు రెండో విడత పథకం కొరకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# యాసంగికి ముందస్తు ప్రణాళికకు సిద్ధంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్**

**సిహెచ్.శివలింగయ్య**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రస్తుత యాసంగి సీజన్ 2022-23 ముందస్తు ప్రణాళికకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తోకలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి సీజన్ 2022-23మార్చి నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. గన్నీసంచులు, అకాల వర్షాల నేపథ్యంలో టార్ఫలిన్స్, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు వాహ నాలు సిద్ధంగా ఉంచుకోవాలని, ధాన్యంను భద్రపరిచేందుకు ఏర్పా టు చేయాలని, ఎలక్ట్రానిక్ కాంటా లు, వేయింగ్ మిషన్స్, మాచర్స్ మీటర్లు, ప్యాడీ క్లీనర్లు, ధాన్యం కొనుగోలు చేయు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సిద్ధంగా ఉంచు కోవాలని, ఈముందస్తు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత రబీ సీజన్‌లో 199, ఖరీఫ్ సీజన్‌లో 177ధాన్యం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు, ఈసారి 199సెంటర్ల ధాన్యం కొనుగోళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు, అవసరమైన చోట మరిన్ని కేంద్రాలను పెం చేందుకు సిద్ధంగా ఉండాలని సం బంధిత శాఖల సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీసీ ఎస్‌వో ఎం.రోజారాణి, డిఎం మార్కెటింగ్ నాగేశ్వర శర్మ, డీఏవో వినోద్‌కుమార్, డీసీవో కిరణ్ కుమార్, డీఎం సంధ్యారాణి, ఏపీడీ నూరుద్దీన్, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి



**దేవరుప్పుల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :**

మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు భూమిపూజ చేశారు. అలాగే కామారెడ్డి గూడెం బస్టాండ్ పరిధిలో యువచైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన సామాజిక న్యాయవేదిక



**ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా ఎసీ ్ప గౌస్ ఆలంను సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి శాలువా కప్పి పూల బొకె అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ జిల్లా ప్రజల సమస్యల సాధనలో ముందుండి న్యాయం కోసం, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార ్యక్రమంలో జిల్లా కలం కార్మిక వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి సాంబయ్య పటేల్, సామాజిక ముస్లిం న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు మహ్మద్ హస్మాన్, యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కోరె రవి యాదవ్, సామాజిక రజక న్యాయ వేదిక ములుగు జిల్లా గోడెల్లి ఓదెలు తదితరులు ఉన్నారు.

# కుల సంఘాల భవనాల నిర్మాణానికి రూ.15 కోట్లు



**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

కుల సంఘాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 కోట్లతో ఆయా సంఘాల నిరాణానికి నిధులు మంజూరి చేసి కృషి చేస్తోందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం నిధుల విడుదలకు సంబంధించిన ఆర్డర్ కాపీని మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కోర్టు స్టే తెచ్చినప్పటికి, రెట్టిపు నిధులను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. నిధుల విడుదలకు సహకరించిన మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గతంలో నర్సంపేట పర్యటనకు వచ్చిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు కేటీఆర్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరిక మేరకు నర్సంపేట పట్టణంలోని కుల సంఘాల భవనాల నిర్మాణాల కోసం నిధులను మంజూరు చేస్తానని హామి ఆచ్చరు. ఇచ్చిన హామి మేరకు పట్టణంలో అడిగిన ప్రతి కుల సంఘానికి స్వంత భవనాన్ని నిర్మించడం కోసం జీవో నెంబర్ 44 ద్వారా రూ. 15 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగింది. పై నిధుల విడుదలకు సంబందించిన అర్డర్ కాపీని మున్సిపల్ శాఖ మాత్యులు కేటిఆర్ చేతుల మీదుగా హైదరాబాద్‌లో అందుకోవడం జరిగింది. గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చి కుల సంఘ భవనాల నిర్మాణాలు ఆలస్యం కావడానికి కారకులయ్యారు. అయినప్పటికీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా రెండింతల రెట్టింపు నిధులను కేటాయించింది. నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో నిధులను మంజూరు చేసిన మంత్రి వర్యులకు ఎమ్మెల్యే పెద్ది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కేటిఆర్‌తో పాటు జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ ఆర్థిక భరోసా



**మంగపేటరూరల్, ప్రభాతవార్త :**

మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామపంచాయతీ నరేందర్‌రావుపేటలో ఇటీవల దమ్ము చక్రాల ట్రాక్టర్ తిరగబడిన ప్రమాదంలో మృతిచెందిన నిరుపేద కొడెం సత్యనారాయణ కుటుంబసభ్యులకు శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్ ఆదేశాల మేరకు నర్సింహసాగర్ శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు బాధిత కుటుంబానికి దశదిన కర్మల నిమిత్తం 50 కేజీల బియ్యం, రూ.2500ల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బోడ సతీష్ వట్టం శ్రీను, మెరుగు గణేష్, బోడ ప్రశాంత్, గొలుసుల సంతోష్, ఎం.డీ.పాషా, బోడ సాంబయ్య, కుంజా లింగయ్య, మెడ సాంబశివరావు, తాటి బన్ని, గూడెం శ్రీకాంత్, తాటి శ్రీరామ్, వట్టం నాగేష్, తడికల బ్రహ్మజీ, బోడ సందీప్, జోసెఫ్‌తంబి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్రన్యాయశాఖ సాధికారతశాఖా మంత్రిని కలిసి ఐక్యవేదిక ప్రతినిధులు

కార్పొరేషన్,ప్రభాతవార్త

ఖమ్మం పట్టణంలో ఓ అపార్టుమెంట్‌లో న్యాయవాద దంపతులైన కిష్టఫర్ అనురాధల పై జరిగినదాడిపై యంత్రాంగం వైఖరిని వివరిస్తూ బిసి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజాసంఘాల ఐక్య వేదిక నాయకులు ఆ సంఘం చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం కేంద్ర న్యాయశాఖసాధికారతఖాఖ మంత్రి శ్రీరామదాసు అతువాలేను కలిసి వినతి అందచేశారు. కిష్టఫర్ అనురాధలపై నేలకొండపల్లి మండలానికి చెందిన కర్నాటి భానుప్రసాద్ కొంతమంది కిరాయి గుండా



లతో వచ్చి దంపతులపై దాడి చేశారని పేర్కొన్నారు. ఈ దాడి ఘటనపై ఇప్పటివ రకు ప్రభుత్వ యంత్రాంగం వారిపై కేసు నమోదు చేయలేదని వివరించారు. దాడిచేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావుతో పాటు కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో కన్వీనర్లు షేక్ అబ్దుల్ రహమాన్. బానోత్ భద్రునాయక్, పద్మాచారి, నగరికంటి సంజీవరావు, పెరుగు వెంకటరమణ యాదవ్,గుండెపోగు అకిల్, ఉపేంద్రనాయక్, రమ్య, దాసరి శ్రీనివాస్, షేక్ మస్తాన్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గేటు వాల్‌లు లీకై మిషన్ భగీరథ నీళ్ళు కలుషితం

### పైపులలోకి చేరుతున్న మురుగునీరు


### పట్టించుకోని అధికారులు

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర



వ్యాప్తంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి నల్లనీళ్ళు అందించే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూ. కోట్లు ఖర్చు చేసి అందిస్తుంటే సంబంధిత అధికారులు నిర్లక్ష్యానికి ప్రతి గ్రామంలో శుద్ది చేసిన నీళ్ళు అందించడంలో విఫలమౌతున్నారు. మండల



పరిధిలోని బాలాజీ నగర్ తండా గ్రామ పంచాయితీ శివారు రమణతండాలో ఎన్నో నెల నుండి గేటు వాల్ లీకై పైపుల్లోకి మురుగునీరు చేరి ఆ నీరు ఇండ్లలోకి చేరుతుంటే గ్రామస్తులు ఎన్నిసార్లు చెప్పినా గ్రామ పంచాయితీ కార్యదర్శి గాని, సర్పంచ్ గాని పట్టించుకోవడం లేదని ప్రరజలు ఆరోపిస్తున్నారు. ఇండ్లలోకి వస్తున్న మురుగునీరుని వాడుతూ ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని రమణాతండా వేదుల చెరువు కేశవాపురం శుద్ద వాగుతండా ఇస్లావత్ తండా పలు గ్రామాల్లో ఇదే పరిస్దితి నెలకొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చుతో ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ నీళ్ళు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇంటింటికి అందించడంలో విషలమౌతున్నారు. గ్రామాల్లో గేటు వాల్ దగ్గర నీళ్ళు లీకై గ్రామాల్లో వాడుతున్న సైడ్ కాల్వ నీళ్ళు మిషన్ భగీరథ పైపులోకి చేరి ప్రజలు రోగాల భారిన



పడుతున్నారని ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవల్సి న బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ఏసీడీ ఛార్జీల పేరిట సర్కార్ నిలువు దోపిడిపై ఆగ్రహాం

### కాంగ్రెస్ రాస్తారోకో,ధర్నా

### వ్యవసాయరంగానికి 24గంటల ఉచిత విద్యుత్ ఒట్టి బూటకం

మాయమాటలతో మోసం చేయడం ఇంకా ఎన్నాళ్ళు...?

కామేపల్లి, ప్రభాతవార్త:

ఇల్లందు-ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్‌లో విద్యుత్ సమస్యల పరిష్కారం కోరుతూ ఏసీడీ ఛార్జీల వసూళ్లను నిరశిస్తూ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం బైఠాయించి గంటన్నర సేపు రాస్తారోకో,ధర్నా నిర్వహించారు.విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించి డిమాండ్లతో కూడిన మెమోరాండంను ఏడికి అందజేశారు.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఇల్లందు నియోజకవర్గ నాయకులు, జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపిటిసినల్లమోతు లక్ష్మయ్య మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతులకు 24గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామని చెప్పి మోసం చేస్తున్నారని విమర్శించారు.బంగారు తెలంగాణలో రైతుల గోస వర్ణనాతీతంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ రంగానికి



ఇస్తున్న త్రీపేస్ కరెంట్‌ను వేళాపాళా లేకుండా ఒక నిర్ణీత సమయం అనేది పాటించ కుండా అరకొరగా నిత్యం కోతలు విధిస్తూ కరెంట్ సప్లై చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దానికి తోడు పేద, మధ్య తరగతి వినియోగదారులపైన అదనపు భారం వేసి వేలకు వేలు ఎసీడీ చార్జీలు పేరిట నిలువు దోపిడి చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం పై తీవ్రంగా విరుచుకుపడ్డారు.పంటల సాగుకు కోతలు లేని విద్యుత్‌ను సరఫరా చేయాలని,అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఏసీడీ చార్జీలను వెంటనే రద్దు చేయాలని, రిపేర్ సాకుతో వేరే ప్రాంతానికి తరలించిన పీటీఆర్‌హేవీ ట్రాన్స్ ఫార్మర్‌ను వెంటనే సబ్ స్టేషన్‌లో అమర్చాలని, గ్రామల వారీగా ఏబీ స్విచ్‌లను అమర్చి ఎల్‌సి తీసుకునే సమయంలో మండలం మొత్తానికి కరెంట్ పోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవెండ్ల రామకృష్ణ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వరికొల్లు సైదులు, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, సర్పంచ్ కిన్నెర నాగయ్య, ఉప సర్పంచ్ బాబు, గాడేపల్లి నర్సయ్య, కోలా వెంకటేశ్వర్లు, భూక్యా బాలు, లకావత్ బాసు, కమటం వెంకటేశ్వర్లు, కమటం వీరయ్య, నల్లమోతు వెంకటనర్సయ్య, చెరుకుమల్ల బుచ్చయ్య, రాయల విజయ్, వైకుంఠం, దేవండ్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ సపావట్ శంకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లభనేని అశోక్, ఆలోత్ శివ, మాలోత్ బావుసింగ్, వనం నాగేశ్వరరావు, ఆలోత్ మోహన్, బానోత్ ఉపేందర్, అజ్మీర శివ, గాడేపల్లి సైదులు, శిలాసాగరపు నాగేశ్వరరావు, దేవుండ్ల నాగేశ్వరరావు, లావుడ్యా సాయి, పండగ కోటేశ్వరరావు, కుర్ర శ్రీకాంత్, కమటం వెంకన్న, అంజయ్య, ఎరుకల నాగరాజు, పండుగ శ్రీను, పండుగ భాస్కర్, పగిడిపల్లి కాటయ్య, కొడిమెల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో రైతు మృతి

పెనుబల్లి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పెనుబల్లికి చెందిన రైతు మల్లెల మారేశ్వరరావు (45) గుండెపోటుతో శనివారం రాత్రి మృతిచెందారు. మృతునికి భార్య,



ఇద్దరు పిల్లలున్నారు. కుటుంబానికి పెద్ద దిక్కు అయిన మారేశ్వరరావు ఆకస్మిక మృతిపట్ల ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగింది. పెనుబల్లి గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో వృద్దురాలు మృతి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:



నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొలికపొంగు సరోజిని (60) అనే వృద్దురాలు మృతి చెందింది.

గువ్వలగూడెం గ్రామంకు చెందిన వంృద్దురాలు కొలికపొంగు సరోజిని నేలకొండపల్లి నందు ప్రధాన రోడ్డు దాటుతుండగా ఖమ్మం వైపు నుంచి వేగంగా వచ్చిన లారీ బలంగా డీకొట్టి మీద నుంచి వెళ్ళటంతో తీవ్రంగా గాయపడింది. తీవ్రంగా గాయపడిన వృద్దురాలు సరోజినిని వైద్యం నిమిత్తం స్దానిక పిహెచ్‌సికి తరలించి ప్రాధమిక చికిత్సలు చేసి అనంతరం 108 అంబులెన్స్ వాహనంలో ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించగా వైద్య చికిత్స పొందుతూ మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. మృతురాలుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నేలకొండపలి ్ల ఎస్సై జి.స్రవంతి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

# సాతానిగూడెంలో డ్రా పద్దతిలో లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు



కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ బదావత్ నాగమణి అధ్యక్షతన తహాశీల్దార్ కోట రవికుమార్ శనివారం డబుల్ బెడ్ రూం లబ్దిదారుల ఎంపిక, ఇండ్ల కేటాయింపు విషయమై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్దిదారుల ఎంపిక, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపును డ్రా పద్దతిలో నిర్వహించారు. సర్పంచ్ బాదావత్ నాగమణి, ఉప సర్పంచ్ ఎలమద్ది మంగమ్మ,గ్రామస్తుల సమక్షంలో లబ్దిదారులను ఎంపిక చేశారు.మొత్తం 50ఇండ్లకు గాను 96 మంది ధరఖాస్తులు చేసుకున్నారు.6 పర్యాయాలు గ్రామసభ నిర్వహించి అర్హత కలిగిన 50మంది లబ్దిదారులను గ్రామ సభ నిర్వహించి డ్రా పద్దతిలో ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోతు సునీత, మండల స్పెషల్ ఆఫీసర్ జి.రవిబాబు, ఆర్ఐ మౌనిక, జిల్లా నాయకులు కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, ఎంపీటీసీ జి.గబ్రునాయక్, ఎలమద్ది యాదగిరి, వీఆర్ఏలు సంపత్, మదన్, రవికుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# పొద్దుతిరుగుడు పంటను పరిశీలించిన జెడీఏ



కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

జోగ్గూడెం గ్రామంలో గిరిజన రైతు భట్టు శంకర్‌నాయక్ సాగు చేసిన పొద్దుతిరుగుడు పంటను జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎం.విజయనిర్మల శనివారం పరిశీలించారు.పొద్దుతిరుగుడు పంట వలన కలిగే ఉపయోగాలు, పంటను పక్షుల నుంచి ఏ విధంగా కాపాడుకోవాలి, పంట కోయినప్పుడు తీసుకోవాల్సి న మెలకువల గురించి రైతులకు ఈ సందర్భంగా ప్రత్యక్షపద్ధతిలో వివరిచారు. గింజలలో తేమ 9 నుంచి 10శాతం వచ్చే వరకు ఎండబెట్టుకోవాలని కోరారు.ఈ పైరుకి రామచిలుకల బెడద ఉంటుందని అన్నారు.కాబట్టి పైరు నుంచి ఒక అడుగు ఎత్తులో మెరుపు రంగు రిబ్బన్లను సూర్యరస్మి రిబ్బన్లపై పడే విధంగా ఉత్తర, దక్షిన దిశలలో కట్టాలని, శబ్దాలు చేయడం ద్వారా గానీ దిష్టిబొమ్మను పెట్టడం ద్వారా గాని చేసి పక్షుల్ని పారద్రోలి నట్లైయితే రామచిలుకల నుంచి పైరుని కాపాడుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ అజ్మీరాశ్రీనివాసరావు, ఎవో బి.తారాదేవి, వ్యవసాయాధికారి (టెక్నికల్) రాజు, కారేపల్లి మండల వ్యవసాయాధికారి ఉమ మహేశ్వరరెడ్డి, జోగ్గూడెం సర్పంచ్ జర్పుల భగవాన్‌నాయక్,రైతులు భట్టు శంకర్‌నాయక్, జర్పుల రవీందర్, జర్పుల రాము, జర్పుల సురేష్, రమేష్, జర్పుల వీరన్న, దారావత్ నాగేశ్వరరావు, జర్పుల ఉదయ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.




## పీఈపీఎస్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



పెరికకుల ఉద్యోగస్తులు, ప్రొఫెషనరల్ సొసైటీ సభ్యులు (పీసీసీఎస్ఐ) 2023 క్యాలెండర్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పన సిద్దులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిద్దులు మాట్లాడుతూ .. పెరిక కులస్తులందరూ కలిసిమెలిసి ఐక్యతకు చిహ్నంగా ఉండాలని, దానితో పాటు అఖిల భారతి పెరిక కుల సధక్ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చాలిశెట్టి రంగారావు, గౌరవ సభ్యులు కుంచాల రాజారాం, రాష్ట్ర నాయకులు శ్రీధర సర్వేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు యర్రంశెట్టి నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి కట్టా నాగేంద్రబాబు, బుడగం శ్రీనివాసరావు, పూజారి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య బంగారు ఆభరణాలు బహూకరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి బెంగుళూరుకు వాస్తవ్యులు 46 గ్రాముల బంగారు కడియం, చిన్న నెక్లెస్‌ను బహూకరించారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు దర్శనానంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయంలోని కార్యనిర్వహణాధికారి బి.శివాజీకు అందజేశారు. ఈ ఆభరణాల విలువ రూ.2,90,000లుగా వెల్లడించారు.

## టిఎన్‌జీవోస్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహా రావు, కార్యదర్శి గగ్గురి బాలకృష్ణ ఆధ్వర్యంలో టిఎన్జీవోస్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు అమర్నేని రామారావు కార్యవర్గం చేతుల మీదుగా టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అమర్నేని రామారావు మాట్లాడుతూ.. ఉద్యోగస్తులు ఎంతో నియము నిబద్ధతతో పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని, భవిష్యత్తులో ఉద్యోగుల న్యాయమైన హక్కులను సాధించుకోవడం కోసం కలిసికట్టుగా ముందుకు పోవలసిన అవసరం ఉన్నదని తెలియజేశారు. అసోసియేట్ అధ్యక్షులు రామ్ నరసయ్య, సోమయ్య, గద్దల నరసింహారావు, గజ్జల శ్రీనివాస్, శ్యామల, శ్రీనివాస్, పాషా, వీరబాబు, నరసింహారావు, గాంధీ, లింగమూర్తి, అంజిబాబు, పుల్లారావు, రామకృష్ణ, వెంకటరమణ, అపర్ణ, విజయ్‌కుమారి, ఈశ్వర్, కృష్ణ, పాపారావు తదితర డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

# ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అయ్యేవిధంగా చూడాలి

### -గర్భిణీ స్త్రీల ఆరోగ్యస్థితిగతులను అనుక్షణం వైద్యాధికారులు, సూపర్‌వైజర్‌లు పర్యవేక్షిస్తుండాలి

### -జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ శిరీష

భద్రాచలం, ప్రభాతవార్త :



వైద్యాధికారులకు, సూపర్వైజర్స్ మాతా శిశు మరణాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ శిరీష సమీక్ష సమావేశంను శనివారం ఐటిడిఏ మీటింగ్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలను ఎర్లీ నమోదు చేయవలెను ప్రభుత్వ ఆసుపత్రిలో తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని, ప్రతి గర్భిణీ స్త్రీ నాలుగుసార్లు స్త్రీ వైద్య నిపుణుల వద్ద వైద్య పరీక్షలు చేయించుకోవాలని, రక్తహీనత ఉన్నట్లయితే గర్భిణీ స్త్రీ కు అందవలసిన ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు ఐరన్, సుక్రోజ్ ఎక్కించుకోవాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించేటువంటి న్యూట్రిషన్ కిడ్స్‌ను అందే విధంగా చూడాలని, ప్రతి పీహెచ్‌సీ పరిధిలో ఈడీడీ క్యాలెండర్‌ను ఏర్పాటు చేసి ఆ క్యాలెండర్ యందు ఫైరిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి వారిని ముందుగానే అన్ని సౌకర్యాలు కొత్తగూడెం కాని, భద్రాచలం గాని పంపించినట్లయితే గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఆపాయం జరగకుండా సురక్షిత ప్రసవం జరుగుతుందని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది ప్రతి గర్భిణీ స్త్రీని తప్పకుండా పరీక్షించి హోమ్ డెలివరీసు జరగకుండా, ప్రైవేటు ఆసుపత్రిలో జరకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే విధంగా ప్రోత్సహించవలెను అని అన్నారు. ప్రాథమిక పరిధిలో రోడ్డు కన్వీనెంట్ లేని గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాల్లో ఉన్న గర్భిణీ స్త్రీలను ముందుగానే పీహెచ్‌సీ పరిధిలో బర్త్ వెయిటింగ్ రూమ్స్‌లలో ఉంచి డెలివరీలు చేయాలని, ఒక గ్రూపును క్రియేట్ చేసి ప్రతి గర్భిణీ గ్రామం నుండి ఏ హాస్పిటల్‌కి వెళ్తున్నారు. వారికి అన్ని రకాల పరీక్షలు అన్ని రకాల మందుదలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని అందరికీ అందే విధంగా చూడాలనని తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు, టీ హబ్ ద్వారా సుమారుగా 55 రకాల రక్త పరీక్షలు చేస్తున్నారు. ఈ అవకాశాన్ని ప్రతి గర్భిణీ స్త్రీ వినియోగించుకోవాలని తెలియజేశారు. ప్రతి గర్భిణీ స్త్రీ పీహెచ్‌సీ పరిధిలో గల 102 వాహనం ద్వారా ప్రతినెల పరీక్ష చేసుకోవచ్చును అనే విషయాన్ని వారికి తెలియజేయలని, ప్రతి గ్రామంలో ఆశ వర్కర్ మరి ఎంపిహెచ్‌ఎం సహాయ సహకారంతో అన్ని విధాల వైద్య సౌకర్యాలు అందే విధంగా యాక్షన్ ప్లాన్ చేయించుకోవాలని, వైద్యులు తప్పనిసరిగా సమయపాలన పాటించి పిహెచ్‌సి పరిధిలో గల గ్రామాలను సందర్శించి సమస్య ఆత్మక గ్రామాలను గుర్తించి వైద్య శిబిరంలో ఏర్పాటు చేయాలని, సమయపాలన డ్యూటీలో నిర్లక్ష్యం వహించిన వైద్య సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోబడును అని ఆదేశాలు ఇచ్చారు. కొత్తగా వచ్చిన వైద్య అధికారులు ఏజెన్సీ ఏరియాలో జరుగుతున్న వైద్య సౌకర్యాల గురించి తెలుసుకుని అందరికీ వైద్య సేవలు అందే విధంగా చూడవలెను అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజకుమార్ డైనమో భద్రాచలం, డాకట్ర్ చైతన్య ఎంసీహెచ్ ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ బాలాజీ ఇమినైజేషన్ ఆఫీసర్, డాక్టర్ పర్షియా నాయక్, కంటి వెలుగు ఆఫీసర్ జిల్లాలో ఉన్న వైద్య అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టుట మనందరి భాధ్యత

### -భద్రాచలం స్పెషల్ సబ్‌జైలు సూపరిడెంట్ ఉపేందర్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలో శనివారం అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సబ్ జైలు సూపరిడెంట్ జే.ఉపేందర్ క్యాన్సర్ అవగాహన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత, పిల్లలు, పెద్దలు, మహిళలకు క్యాన్సర్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. సిగరెట్లు, గుట్కాలు, మద్యం, పాన్ పరాకులు వీటి జోలికి వెళ్లకుండా యువత ఉండాలని వారు సూచించారు. చిన్నతనం నుండి పిల్లలకి క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలని అన్నారు. క్యాన్సర్ వచ్చిన వాళ్లకి మనోధైర్యం నింపి వారిని కూడా మనతోపాటే సాటి మనిషిగా గుర్తించి వారి మనోభావాలు దెబ్బ తినకుండా మెలగాలని అన్నారు. పల్లెటూర్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా, ఆశ వర్కర్ల ద్వారా, ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఈ యొక్క ఒక హృదయం సంస్థను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒక హృదయం సంస్థ అధ్యక్షులు మిట్ట కంటే సంజీవరెడ్డి, కోశాధికారి పొన్నాల కవిత, కార్యవర్గ సభ్యులు కడారి వెంకటేశ్వరరావు, రవళి తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు పోరాట ఫలితమే భోజన కార్మికుల వేతనాల జీవో విడుదల

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



సుదీర్ఘకాలంగా సిఐటియు చేస్తున్న పోరాటాల వల్ల ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ.2 వేలు వేతనం పెంచుతూ నిర్ణయించారని పెంచిన వేతనం జీవో విడుదల చేయాలని గత సంవత్సర కాలంగా సిఐటియు అనేక రూపాలలో ఆందోళన పోరాటాలు నిర్వహించిందని వీటన్నిటి ఫలితంగానే 3.2.2023న రూ.2వేలు వేతనాన్ని అమలుపరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేసిందని, ఈ జీవో విడుదల సిఐటియు పోరాటాల ఫలితం అని సిఐటియు శ్రామిక మహిళా కన్వీనర్ మర్లపాటి రేణుక, భద్రాచలం పట్టణ నాయకులు తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు శివమ్మ తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదీన మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి సిఐటియు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి చురుకు తగిలి జీవోను విడుదల చేశారని సిఐటియు పేర్కొన్నది. రూ.2 వేలు పెంపు అనేది న్యాయబద్ధంగా లేదని ప్రభుత్వం నియమించిన పిఆర్‌సి సిఫార్సుల మేరకు కనీస వేతనాలు అమలు చేయాలని ఆ లెక్కన మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు డిమాండ్ చేసింది. ప్రభుత్వం కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని లేదంటే గుడ్డు ప్రభుత్వమే సప్లై చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. వంట గ్యాస్ను ప్రభుత్వమే అందించాలని, అన్ని పాఠశాలల్లో వంట షెడ్లు నిర్మించాలని, వంట పాత్రలు ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు ప్రతి సంవత్సరం రెడు జతల యూనిఫాం బట్టలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికారుల వేధింపులు, అక్రమ తొలగింపులు నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారం చేయాలని, అందుకోసమే ఫిబ్రవరి 15వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని సిఐటియు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం ఏయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మనం వంట చేయట్లేదని హైదరాబాద్ చేయాలి. ఎన్.నాగరాజు, ఏ.కోముల, సీహెచ్.రమాదేవి, ఎస్‌కే.సఫీయా, ఎం.రాజేశ్వరి, జి.లక్ష్మి, సిహెచ్.దమయంతి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలపై దృష్టి సారించండి

## కలెక్టర్‌తో ప్రత్యేకంగా సమావేశమైన జడ్పీ చైర్మన్

*మధిర, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*

మధిర నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై శనివారం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఎర్రుపాలెం, మధిర, బోనకల్ మండలాలకు చెందిన పలువురు రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పెండింగ్‌లో ఉన్న రెవిన్యూ పట్టాదారు పాసుపుస్తకాలు సహా పలు సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. ప్రధానంగా ఎర్రుపాలెం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో వినోభావ భూ సమస్యలపై గ్రామ రైతులతో కలిసి కలెక్టర్‌తో మాట్లాడారు. మధిర మండలం ఆత్కూరు, మర్లపాడు, వంగవీడు గ్రామాల సర్పంచ్‌లతో కలిసి ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్న రెవిన్యూ సమస్యలను గ్రామ సర్పంచ్, రైతులతో కలిసి చర్చించారు. ఈ క్రమంలోనే ఎర్రుపాలెం మండలంలో ఉన్న విలేకరులకు ఇండ్ల స్థలాల కేటాయింపు గురించి జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. అనంతరం కలెక్టర్‌తో ఆయన ఛాంబర్‌లో సమావేశమైన జిల్లా పరిషత్ చైర్మన్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ విపి గౌతమ్, జడ్పీ చైర్మన్‌తో తన దృష్టికి తీసుకువచ్చిన విషయాలపై పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆ మేరకు ఆయా మండలాల అధికారులతో మాట్లాడిన కలెక్టర్ సమస్యలకు సంబంధించి విచారణ జరిపే పరిష్కరించడంతో పాటు తనకు నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిసింది.



# మద్దులపల్లి మోడల్ కాలనీ అక్రమాల పుట్ట

*ఖమ్మం రూరల్, ప్రభాతవార్త .*

మద్దులపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలో గల తెల్దారుపల్లి స్టేజి వద్ద సుమారు 14ఎకరాల స్థలంలో మద్దులపల్లి తెల్దారుపల్లి గ్రామ ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇప్పుట కొరకు ఆనాడు తమ్మినేని వీరభద్రం ఎంపీ ఉన్న సమయంలో 2 గ్రామాల సీపీఎం శాఖలు ఇండ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమం కూపకల్పన చేయటం జరిగింది. ఇట్టి ఇండ్ల స్థలాన్ని అర్హులైన లబ్దిదారులు పంపిణీ చేసే విషయంలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని మద్దులపల్లి సీపీఐ గ్రామ శాఖ అనేక మార్లు వివిధ గ్రామ శాఖలలో అధికారులకు విన్నవించటం జరిగిందని శనివారం విలేఖర్ల సమావేశం తెలిపారు. 27సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న 40ప్లాట్స్‌ను కూడా 2గ్రామాలకు చెందిన సీపీఎం నాయకులు అర్హులైన లబ్దిదారులకు పంచకుండా ఖాళీ పట్టాలను వారి వద్దనే ఉంచుకున్నారని వాటిని వెంటనే అర్హులైన లబ్దిదారులకు పంపకం చేయాలని మద్దులపల్లి సీపీఐ గ్రామ శాఖ డిమాండ్ చేస్తుంది. ప్లాట్స్ పంకాల విషయంలో సీపీఎంకు చెందిన నాకులు, 2గ్రామాలలో అర్హులైన లబ్దిదారులను గుర్తించి ఇవ్వటంతో పాటు అనర్హులైన వేరు వేరు మండలాలలకు చెందిన జిల్లాకు, రాష్ట్రాలకు చెందిన నాయకులకు ఇచ్చారని వాటిని వెంటనే తొలగించి అర్హులైన 2గ్రామాలకు చెందిన పేదప్రజలకు ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అది అలా ఉండగా 14ఎకరాల భూమిని రైతుల వద్ద నుండి రూ. 80వేలు చొప్పున ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయగా కొంత భూమిని రూ. 1లక్ష చొప్పున కొనుగోలు చేయటం జరిగింది. అంతే కాక కొనుగోలు చేసిన భూమిని ఆనుకొని ఉన్న అర ఎకరం ప్రభుత్వ భూమి కూడా ప్లాట్స్ కొందరు వినియోగించటం జరిగిందని సీపీఐ గ్రామ శాఖ తెలిపింది. ఫ్రీగా ఇవ్వవలసిన ప్లాట్స్‌ను ఆనాటి రెండు గ్రామాలకు చెందిన రెండు సీపీఐ శాఖలు ఒక్కొక్క లబ్దిదారుడు నుండి రూ. 3వేల నుండి రూ. 4వేల వరకు లబ్ది దారుల నుండి వసూలు చేసినట్లు తెలిపారు. అది అలా ఉండగా నేటికి లబ్దిదారులకు పంచకుండా ఉన్న 40ప్లాట్స్‌ను 2గ్రామాలకు చెందిన స్థానిక నాయకులు వారి వద్దనే పెట్టుకున్నారు. వెంటనే వాటిని అర్హులైన 2గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ఇవ్వాలని ఇట్టి ప్లాట్స్ విషయంలో జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని, అర్హులైన 2గ్రామాల పేదప్రజలకు ఇవ్వాలని సీపీఐ గ్రామ శాఖ విజ్ఞప్తి చేశారు.

# మత్తు పదార్దాలకు దూరంగా ఉంటేనే భావి జీవితం ఆనందం

## కౌన్సిలింగ్ మత్తు పదార్దాలకు దూరం

*మధిర, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*

మత్తు పదార్దాలకు బానిసలు కావడం ద్వారా జీవితాలను నాశనం చేసుకోవద్దని మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ శనివారం పేర్కొన్నారు. మధిర పట్టణంలో ఉన్న షేర్ మత్తు పదార్దాల బానిసల పునరావాసకేంద్రం ఆధ్వర్యంలో నషముక్త్ భారత్ కాంఫేయిన్‌లో భాగంగా శనివారం టీపీఎం ఉన్నత పాఠశాలలో మత్తు పదార్దాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం నారాయణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి ఎం ప్రభాకర్ మాట్లాడుతూ.... యువత చెడు మార్గాలను వీడి వివేకానందుని ఆదర్శ మార్గాలను పాటించి, నిలువలతో కూడిన ఉన్నతమైన ఆశయాలతో రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. మరొక అతిథి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సర్వాజ్ మాట్లాడుతూ.... విద్యార్థులు ఒక మంచి పుస్తకం చదవడం అలవాటు చేసుకుంటే 100మంది మంచి పుస్తకం చదవడం అలవాటు చేసుకుంటే 100మంది మంచి స్నేహితులతో సమానమని తెలిపారు. మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు దగ్గరైన వారు మాయమాటలు చెప్పి మత్తుకు అలవాటు చేస్తారని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్దాలతో పాటు చెడు వ్యసనాలకు లోనైతే ఇబ్బందులు ఎదురై చెడు అలవాట్లకు బానిసలుగా మారి సమాజంలో చిన్నచూపుకు గురౌతున్నారన్నారు. షేర్ డీడీఏసీ కౌన్సిలర్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ.... 18సంవత్సరాల వయస్సు వారు గంజాయి, బోనిఫిక్స్, వైటనర్ బానిసలుగా మారి తల్లిదండ్రులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న వారికి మా రెహబిలిటేషన్ సెంటర్‌లో ట్రీట్‌మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 150మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జలాభిషేకం చేసిన అదనపు కలెక్టర్

*మహబూబాబాద్, ప్రభాతవార్త:*

ఈ నెల 1 నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో జరుగుతున్న బొడ్రాయి పునఃప్రతిష్ట వేడుకలను ఉత్సవ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ౦ శనివారం పట్టణంలో వేణుగోపాల స్వామి దేవాలయ సమీపంలో ఏర్పాటుచేసిన బొడ్రాయి గ్రామ దేవత పునఃప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ రాగిబిందెతో జలాభిషేకం చేసి కుంకుమార్చనలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆదేవిధంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, డా॥ సీతామహాలక్ష్మి దంపతులతో పాటు ఎంపి మాలోత్ కవిత, బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులైన మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి దంపతులు, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మార్నేని వెంకన్న దంపతులు, ఎడ్ల వేణుమాధవ్, మాటె నాగేశ్వరరావు, కర్పూరపు గోపి, చిట్యాల జనార్దన్, పిల్లి సుధాకర్, ఇతర పురప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.






## విద్యార్థినులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన



*మధిర, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*

ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ నందు రమ హాస్పిటల్ వైద్యురాలు మనోరమ (గైనాకాలజిస్ట్) విద్యార్థినీలకు పాఠశాల ఉపాధ్యాయులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దానిని ఏలా నివారించాలి. వ్యాధిని ఏ విధంగా గుర్తించాలి, క్యాన్సర్‌కు చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా రమ హాస్పిటల్ నందు మహిళలకు క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం క్యాన్సర్ వ్యాధి ఉన్న మహిళలు పరీక్షలు చేయించుకోవాలని డా॥ మనోరమ తెలిపారు.

## విద్యార్థులకు బుక్లెట్ ఫైల్ అందజేత



*మధిర, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*

పట్టణంలోని టీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిచదువుతున్న విద్యార్థులకు బుక్లెట్ ఫైల్‌లను శ్రీనిధి విద్యా సంస్థల అధినేత అనిల్ నెహ్రూ శనివారం అందజేశారు. మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సుమారు 600మంది విద్యార్థులకు బుక్లెట్ ఫైల్‌లను అందించినట్లు తెలిపారు. అంతరం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన సామాగ్రి పలు ప్రోత్సాహ బహుమతులను అందజేస్తామన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థితికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నారాయణరావు పాల్గొన్నారు.

## ఘనంగా యుగంధర్ జన్మదిన వేడుకలు



*మధిర, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*

మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన దినోత్సవ వేడుకలు జిల్లా బీఆర్ఎస్ నాయకులు మొండితోక సుధాకర్‌రావు, చెరుకూరి నాగార్జునల ఆధ్వర్యంలో శనివారం మధిరలో ఘనంగా నిర్వహించారు. వినాయకుని గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. క వెంకటేశ్వరస్వామి గుడిలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదల రామారావు, మాదల రాంబాబు, గార్లపాటి రవి, చిరవంగి బుజ్జిబాబు, కొమ్ము మస్తాన్, కట్టకూరి రఘు, చింతల పద్మనాభం, పద్మ, నందిపాటి చిన్నబాబు, గద్దల రాకేష్, మారిపోగు వెంకట్, ఎస్సీ కాలనీ పెద్దలు, యూత్ పాల్గొన్నారు.




# ఘనంగా సెయింట్ జోసెఫ్ డైమండ్ జూబ్లీ అల్యూమ్నీ డే

**- పూర్వ ఉపాధ్యాయులను సన్మానించుకున్న ఆనాటి విద్యార్థులు**




*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

ఒకప్పుడు వీరంతా ఇదే పాఠశాలలో కలిసి చదువుకున్న వారు... పదవ తరగతి పూర్తి అయిన తరువాత పాఠశాల నుంచి బయటికి వెళ్లి ఉన్నత విద్యను పూర్తిచేసుకొని ఏదో ఒక ఉద్యోగంలో స్థిరపడిన వారు... మరలా ఒక గూటికి చేరుకున్నారు. పాఠశాలను స్థాపించి 60 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా ఇప్పటి వరకు



పదవ తరగతి పూర్తి చేసుకున్న సుమారు 50కి పైగా బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపైకి చేరారు. 60 ఏళ్ల ప్రస్థానంలో పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన వారంతా ఏదో ఒక కొలువులో స్థిరపడిన వారే... ఇప్పుడు పాఠశాల వారికి ఆహ్వానం పలకడంతో ఎన్ని పనులు ఉన్నా... ఎక్కడ... ఏ దేశంలో స్థిరపడినా కానీ వారంతా వెంటనే రెక్కలు కట్టుకొని వాలిపోయారు... శనివారం స్థానిక ధన్‌బాద్‌లోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా అందరూ అల్యూమ్నీ డే ను నిర్వహించుకున్నారు. తాము కలుసుకోవడమే కాకుండా... ఆ నాడు తమకు విద్యాబుద్దులు నేర్పించిన గురువులను సైతం వారు గుర్తు చేసుకున్నారు. తమ టీచర్లు ఎక్కడ ఉన్నారో వారి జాడ తెలుసుకొని వారందరినీ ఆహ్వానించుకొని ఒకే వేదికపై గురువులకు ఆత్మీయ సత్కారం చేశారు. తమవంతుగా ఉపాధ్యాయులను సన్మానించుకొని జ్ఞాపికలను బహుకరించారు. పూర్వ విద్యార్థుల రాకతో పాఠశాల ఆవరణ అంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు జరగనున్న వేడుకల్లో భాగంగా తొలిరోజు శనివారం నాడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగింది. నాడు వారు చదువుకున్న సమయంలో చేసిన అల్లర్లు, ప్రస్తుతం వారు ఉద్యోగ రీత్యా చేస్తున్న విధులు, సంపార జీవితం, పిల్లలు, వారి భవిష్యత్తు ఇలా... అన్ని విషయాలను అడిగి తెలుసుకొని ఆత్మీయ పలకరింపు చేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బ్యాచ్‌ల వారీగా పూర్వ విద్యార్థులందరూ తమతమ ఉపాధ్యాయులను సన్మానించుకొని వారి ఆశీర్వచనాలు పొందారు. ఫన్నీ గేమ్స్‌ను నిర్వహించారు. అందరు ఒకే చోట చేరి సహపంక్తి భోజనాలు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ప్రత్యేక బస ఏర్పాటు చేశారు. అదే విధంగా ఎవరి అభిరుచులకు తగిన విధంగా భోజన వసతులు ఏర్పాటు చేశారు. ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.




## సీఐటీయూ పోరాట ఫలితంగానే మధ్యాహ్న భోజన వర్కర్ల వేతన పెంపు

*ములకలపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*



మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ నిర్వహించిన పోరాట ఫలితంగానే ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.3వేలు గౌరవవేతనం పెంచేలా జీవో విడుదల చేసిందని ఆ సంఘం మండల కార్యదర్శి బుగ్గ వెంకట నరసమ్మ శనివారం హర్షం వ్యక్తం చేశారు. ములకలపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా రూ.1000తో వెట్టిచాకిరీ చేశారని, ప్రభుత్వమే కోడిగుడ్లు కూడా సరఫరా చేసి పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచేలా జీవో తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు భూక్యా క్రాంతి, సంఘం అంజమ్మ, ముదిగొండ అనసూర్య, జయ, కీసరి సుజాత, పావని తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని పర్యటనను జయప్రదం చేయండి

*చుంచుపల్లి, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*




సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీలో ఎస్‌సీబీ నగర్, మేషన్ కాలనీ, రాంబాయి నగర్‌లలో పర్యటించనున్నట్లు జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా తెలిపారు. మేషన్ కాలనీలోని గుడివద్ద సీపీఐ ఆఫీస్ స్థలంలో ప్రశాంతినగర్ గ్రామ పంచాయతీ విస్తృత జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, సీపీఐ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ

*జూలూరుపాడు, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

మండలంలోని జూలూరుపాడు పోలీస్‌స్టేషన్‌లో శనివారం కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ సందర్శించారు. డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరంఎస్సై పోటు గణేష్‌ను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ... శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రజలు రాజకీయ నాయకులు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.




## జిల్లాలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు తనిఖీ

*చంద్రుగొండ, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*



ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కొత్తగూడెం, జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది గత రెండు రోజులుగా చంద్రుగొండ మండలంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. చట్టవిరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుపుకున్న వ్యక్తులపై దాడులు నిర్వహించి వారి వద్ద నుంచి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని వారిపై ఎక్సైజ్ యాక్టు 1968 ప్రకారం కేసులు నమోదు చేశారు. మద్దుకూరుకు చెందిన పెంటి లక్ష్మీనారాయణ, చంద్రుగొండకు చెందిన బండి మల్లయ్య, తిప్పనపల్లికి చెందిన రామిశెట్టి శ్రీనివాసరావు, చంద్రుగొండకు చెందిన కంచర్ల రాములు, మంగయ్యబంజరకు చెందిన మాలోత్ నర్సింహారావులపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి 75 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ రాజు, కొత్తగూడెం సీఐ అశోక్ కుమార్, ఎస్సై సాయికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

*పాల్వంచ, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

పాల్వంచలో ఉన్న శ్రీభాగ్య ఆస్పత్రిలో ప్రజలకు ఆదివారంనాడు ఉచితం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్యులు తెలిపారు. ప్రజలకు ఉచితంగా ఎముక సాంద్రతా వైద్య పరీక్షలు నిర్వహించబడుతుందని, ఆర్థోపెడిక్ వైద్యులు సురేష్ పాడ్యా, శంకర్, భాగ్యలక్ష్మీలు పాలొనగని వైద్య పరీక్షలు చేస్తారని, పట్టణ ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

**-బిజేపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రావు**

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. రాష్ట్ర జిల్లా కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం మండల కమిటీ పట్టణంలోని సమస్యలపై కొన్ని తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ .. ఈనెల 10 నుండి 25వ తేదీ వరకు స్టేట్ కార్నర్ మీటింగ్లు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆ వీధులలో ఉన్న సమస్యలను తెలుసుకుని ఉన్నత అధికారులకు వినతిపత్రాలు సమర్పించి ధర్నా కార్యక్రమాలు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్ రూమ్‌లు ప్రతి పేదవాడికి అందే విధంగా ఉన్నత అధికారులకు తెలియజేయాలని, రైతుల రుణమాఫీని వెంటనే ప్రభుత్వం వడ్డీతో సహా చెల్లించి రైతులను ఆదుకోవాలని, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తానని ప్రభుత్వం మాటిచ్చి తప్పుకున్నది వెంటనే డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించాలని, మండల కమిటీ తీర్మానించారు. అన్ని సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో , మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు క్రాంతిబాబు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుర్రముచ్చు జయరాజు, బీజేవైఎం జిల్లా నాయకులు ములిశెట్టి నిఖిల్, మండల అధ్యక్షులు అన్నం హరీష్, మండల ఉపాధ్యక్షుఉల సూరత్ సుదర్శన్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు ఓ.సాయి, గడ్డం శ్రీహరి, అల్లాడి వెంకటసుబ్బయ్య, బిఎస్.నారాయణ, మండల కార్యదర్శులు కాసాని శ్రీనివాస్, రాంబాబు, శ్రీనివాస్, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ద్వంద వైఖరిని నిరసించాలి

**- హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రియాజ్**



కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గనిలో శనివారం గేట్ మీటింగ్ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరిని నిరసిస్తూ కార్మికులకు జరిగే అన్యాయాన్ని ముమ్ముందు హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నిరసించాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రియాజ్ పిలుపునిచ్చారు. హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాలను వివరించి విజయవంతం చేయాలని కోరారు. త్వరలో జరగబోయే వేజ్‌బోర్డుకు సంబంధించిన పెర్క్స్ అలవెన్సు వంటి వాటిపై చరనచర్ల్లో కార్మికులకు మంచి వేజ్ బోర్డు అగ్రిమెంట్ చేసే విధంగా కృషజ చేస్తామని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా కార్మికులకు అన్యాయం జరిగే విధంగా అలవెన్సుపై ఫ్రీజింగ్ విధిస్తే వాటిని అడ్డుకోవడానికి హెచ్ఎంఎస్ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఆంజనేయులు, ఆసీఫ్, గోద రమేష్, అజీజ్, గౌస్, అజయ్‌బాబు, వజీర్, గోవర్ధన్, బాలచందర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ జాతర బ్రోచర్ ఆవిష్కరణ

ములకలపల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :



ములకలపల్లిలోని నూతన శివాలయంలో శివరాత్రిని పురస్కరించుకుని ఈనెల 17 నుంచి 19వ తేదీవరకు నిర్వహించ తలపెట్టిన జాతర మహోత్సవ బ్రోచర్‌ను అన్నపురెడ్డిపల్లి శివాలయం అధ్యక్షులు మార్గాని శ్రీనివాస్ శనివారం ఆవిష్కరించారు. తొలుత ఆయన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయకమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్, సభ్యులతో కలిసి బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ తొలిసారి జరిగే జాతరకు భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావాలని, జాతర ఏర్పాట్లను పెద్ద ఎత్తున చేస్తున్నట్లు తెలిపారు. 17న పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, మండపరాధన, రుద్రహోమం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, 18న శివపార్వతుల కల్యాణం రాత్రి 11 గంటల నుంచి జరుగుతుందని, 19న స్వామివారికి వాహనసేవ నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతరలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పువ్వాళ్ల మంగపతి, కొమరయ్య, కొదుమూరు గోపాల్, కుంచారపు శ్రీను, మాధవరావు, వెంకన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకాలనీలో కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమం

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 4 - (ప్రభాతవార్త): మండలంలోని గట్టుమళ్ల గ్రామ పంచాయతీ గంగమ్మకాలనీలో ఉన్న మినీ అంగన్‌వాడీ కేంద్రంలో కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి గురించి వివరించి ప్రతిజ్ఞ చేయించారు. నా కుటుంబంలో లేదా పొరుగు వారిలో లేదా ఈ సమాజంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు లేదా దాని మీద నొప్పి కలిగించినప్పుడు తెలియకపోతే వారిని సమీప ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యుడిని సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకొని తగిన చికిత్స చేసుకోమని సలహా ఇచ్చానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ వెంకట నరసమ్మ, ఏఎన్ఎం పార్వతి, పద్మ, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, రాజేశ్వరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఉపాధి పట్ల మోడీ విధానాలు ఎండగడదాం : ఏఐపీకేఎంఎస్

ములకలపల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో రూ.2.75లక్షల కోట్ల బడ్జెట్ పెంచి ప్రతి వ్యవసాయ కార్మికుడికి 200 రోజులు పనిదినాలు కల్పించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా ఉపాధ్యక్షుడు నూపా భాస్కర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శనివారం పార్లమెంట్ సమావేశాల్లో ఉపాధి కార్మికులకు కేటాయించిన బడ్జెట్‌కు నిరసనగా ఎంపీడీవో కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రం ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూలీలపై కేంద్రం ఉసురుపోసు కుంటుందని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో బడ్జెట్‌ను పెంచి ప్రతి వ్యవసాయ కార్మికునికి 200 రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో వ్యవసాయ రంగంపై 70శాతం ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారని, వ్యవసాయ కార్మికులు, ప్రభుత్వ విధానాల మూలంగా వ్యవసాయంలో ఎరువుల వాడకం పెరిగి యాంత్రీకరణ వినియోగంతో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని, దీంతో ప్రభుత్వం 2005లో చేపట్టిన జాతీయ ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం బొంద పెట్టే ప్రయత్నంలో భాగంగా బడ్జెట్‌లో కోత పెట్టారని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్రం ఉపాధిహామీపై దృష్టి సారించి కార్మికుల ఉపాధి కోసం బడ్జెట్‌లో రూ.2.75లక్షల కోట్లు కేటాయించి కనీస వేతనాల చట్టం అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సహాయ కార్యదర్శి పి.లక్ష్మణ్, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి కిషోర్, పోరహక్కుల సంఘం జిల్లా నాయకులు బండారు నాగేంద్రబాబు, ఒరుగంటి శ్రీను, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాతకొండ బెటాలియన్‌లో ఉచిత వైద్య శిబిరం

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 4 - (ప్రభాతవార్త): మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో కమాండెంట్ వీవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం వైద్య విద్యలో ప్రావీణ్యం పొందిన ప్రముఖ డాక్టర్లు డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, డెర్మటాలజిస్టు డాక్టర్ సుగుణ, డాక్టర్ బాబురావు, డాక్టర్ శంకర్, డాక్టర్ శైలేష్, డాక్టర్ నర్సుదలు పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. బెటాలియన్ పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, బెటాలియన్ పరిసర ప్రాంత ప్రజలు వచ్చి వారి అనారోగ్య సమస్యలను తెలిపి ఉచితంగా వైద్య సేవలు పొందారు. అసిస్టెంట్ కమాండెంట్‌లు సీతారాం, కాళిదాసు, వీరన్న, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.







## గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కాలేజీలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 4 - (ప్రభాతవార్త):



స్థానిక గౌతమ్‌నగర్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష ఆదేశాల మేరకు క్యాన్సర్ నివారణ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో మణికంఠరెడ్డి, ఎన్‌సీబీ కో ఆర్డినేటర్ రాంప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ విజయకుమార్‌లు పాల్గొని విద్యార్థులకు క్యాన్సర్ చికిత్స, నివారణ మార్గాలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఏఎన్ఎం కృష్ణవేణి, జంతుశాస్త్ర అధ్యాపకురాలు యశోద పాల్గొన్నారు.

## తిమోతి మృతికి అధికారులు, టీబీజీకేఎస్ నాయకుల సంతాపం

కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో మెకానికల్ ఫోర్‌మెన్‌గా పనిచేస్తున్న ఎంఈ తిమోతి శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉనానరు. ఈ విషయం తెలుసుకున్న ఏరియా డీవైజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, వర్క్‌షాప్ హెచ్‌వోడీ టి.శ్రీకాంత్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఏరియా వర్క్‌షాప్ ఇంజనీర్ శంకర్, అనీల్, ఉపేందర్, పిట్ కార్యదర్శులు ఎండీ సత్తార్‌పాషా, గౌస్, కేవీ రెడినడ, జయరాజ్, ఐమన్స్, ఆధార్ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, సమ్మయ్య, చంద్రశేఖర్, మురళీ మోహన్, ప్రవీణ్, సత్యశివరాం, రాహుల్‌లు ఉన్నారు.

## కొత్తగూడెం నివాసికి పతకాల పంట

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 4 - (ప్రభాతవార్త):



కొత్తగూడెం పట్టణానికి చెందిన చిరు ఉద్యోగి షేక్ రియాజ్ టేబుల్ టెన్నిస్‌లో రెండు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకాన్ని సాధించాడు. చిన్నప్పటి నుంచి తనకు టేబుల్ టెన్నిస్‌పై ఉన్న మక్కువతో కఠోర సాధన చేశాడు. హైదారాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన 5వ ఆలిండియా మాస్టర్ గేమ్స్ ఛాంపియన్‌షిప్, జాతీయ స్థాయి పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనపర్చాడు. మిక్సుడ్ డబుల్స్‌సలో గోల్డ్ మెడల్, మెన్స్ డబుల్స్‌లో గోల్డ్ మెడల్, సింగిల్స్‌లో ఒక కాంస్య పతకాన్ని సాధించాడు. అదే విధంగా ఈ ఏడాది రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో ఒక స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు.

# జాతరకు శ్రీముత్యాలమ్మ గుడి ముస్తాబు

**-ఈ నెల 6 నుండి 14వ తేదీ వరకు 9 రోజుల పాటు జాతర నిర్వహణకు ఏర్పాట్లు**

**-జాతర కళ సంతరించుకున్న దుమ్ముగూడెం గ్రామం**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతరకు అమ్మవారి దేవాలయం ముస్తాబైంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి 9 రోజుల పాటు అమ్మవారి జాతరకు ఆలయ కమిటీ నిర్వహిస్తూ వస్తుంది. ఈ నెల 6 నుండి 14వ తేదీ వరకు 9 రోజుల పాటు జాతర నిర్వహించేందుకు ఆలయ కమిటీ, గ్రామస్తులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. 9 రోజుల పాటు నిర్వహించే ఈ జాతరలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి సమీప రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి అమ్మవారి భక్తులు జాతరకు వచ్చి తమ మొక్కుబడులను చెల్లించుకుంటారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కమిటీ, గ్రామపంచాయతీ, వివిధ శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు.

**-విద్యుత్ కాంతులతో విరజిల్లుతున్న దేవస్థానం**

జాతర కొరకు ప్రత్యేకంగా దేవాలయంతో పాటు దేవాలయ పరిసర ప్రాంతాలు, వివిధ విద్యుత్ దీపాలు మిరుమిట్లు కొలుపే విద్యుత్ సెట్టింగులతో నూతన కాంతులు విరజిల్లుతున్నాయి. చూపరులను కళ్ళు కట్టే విధంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. భారీ సెట్టింగ్‌తో పాటు ప్రవేశద్వారం వద్ద ఎల్‌ఈడీ విద్యుత్ లైటింగ్‌లను ఏర్పాటు చేశారు.

**-మూడు సార్లు ఊరేగింపు హైలెట్స్**

9 రోజుల పాటు నిర్వహించే శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరలో అమ్మవారి ప్రతిరూపాలైన దర్గలను మగవారు ఆడవేషం ధరించి మూడవ రోజు, 6వ రోజు, 9వ రోజు గరగలను తలపై పెట్టుకుని గ్రామపురవీధులలో ఇంటింటికి తిరుగుతూ భక్తులు ఇచ్చే మంగళహారతులు, ప్రసాదాలను స్వీకరిస్తారు. జాతర చివరి రోజు ఈ నెల 14వ తేదీన దరగల ఊరేగింపులో విచిత్ర వేషధారణలు, కొమ్ము నృత్యాలు, డప్పు వాయిద్యాలు, బాణసంచా, విచిత్ర వేషధారణలతో ఊరేగింపు చూడటానికి రెండు కళ్ళు సరిపోవంటే అతిశయోక్తి కాదు. ఊరేగింపు ప్రారంభంలో అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ధ్వజస్థంభం వద్ద దరగలను పెట్టి డప్పు వాయిద్యాలతో పూజలు నిర్వహించే సమయంలో ధ్వజస్థంభంకు ఉన్న గంటలు వాటికవే ఊగుతూ భక్తులకు నిదర్శనంగా నిలుస్తాయి. ధ్వజస్థంభంపై ఉన్న గంటలు ఊగిన తరువాతే గరగలు ఆలయం నుండి పురవీధుల్లోకి ఊరేగింపుగా వెళ్తాయి. ఈ ఘట్టాన్ని తిలకించేందుకు ఎంతోమంది భక్తులు దేవాలయానికి చేరుకుని కళ్ళారా వీక్షిస్తారు. ముత్యాలమ్మతల్లి సత్యవంతురాలనే నిదర్శనంతో సంతృప్తితో వెనుతిరుగుతారు.

**-9 రోజులు పాటు ఉచిత అన్నదాన కార్యక్రమం**

జాతర 9 రోజులు వేలమంది భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని దేవస్థానం ఆధ్వర్యంలో ఫుడ్ కమిటీని ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జాతరలో గొప్పవిశేషం. వేలసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి గుడికి వచ్చి దర్శనం అనంతరం ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఎంతో సంతృప్తిని పొందుతారు. ఎక్కడా లేని విధంగా 9 రోజుల పాటు అన్నదానం నిర్వహించేందుకు భక్తులు తమకు తోచిన విరాళాన్ని ధనరూపేణ, ధాన్యరూపేణ, వస్తు రూపేణ దేవాలయానికి అందిస్తుంటారు.

**-9 రోజుల పాటు అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

ముత్యాలమ్మ అమ్మవారి జాతరలో 9 రోజుల పాటు ప్రతి రోజు రాత్రి 8 గంటల నుండి ప్రసిద్ధి గాంచిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. అనేకమంది ప్రేక్షకులు, భక్తులు ఈ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుండి దుమ్ముగూడెం గ్రామం తరలివస్తుంటారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో పేరుగాంచిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను దుమ్ముగూడెం గ్రామంలో నిర్వహించడం జాతరలో హైలెట్స్‌గా నిలుస్తాయి. దుమ్ముగూడెం గ్రామంలో జరిగే ముత్యాలమ్మవారి 22వ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని భక్తులకు అమ్మవారి దర్శనం త్వరిత గతిన జరిగేలా ప్రత్యేక క్యూలైన్‌ల నిర్మాణాలు చేసామని, ఈ నెల 6 నుండి 14 వరకు జరిగే అమ్మవారి జాతరలో భక్తులు తమ మొక్కుబడులను చెల్లించుకోవాలని ఆయన కమిటీ చైర్మన్ ముక్కా గణేష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## నేడు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహా అన్నదానం

### ప్రత్యేక పూజలతో పాటు అన్ని ఏర్పాట్లు పూర్తి

**మధిర, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

మదిర పట్టణంలోని వైరా నది సమీపంలో వెంచేసి ఉన్న శ్రీ మహా మృత్యుంజయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట ఉపాలయాల విగ్రహాల ప్రతిష్ట ఆదివారం జరగనుంది. ఈ నెల 1 తేదీ నుండి ఈ మహోత్సవానికి సంబంధించి ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలందు విగ్రహాలకు ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలను ప్రాణ ప్రతిష్ట ప్రక్రియను పూర్తి చేశారు. గ్రామోత్సవాన్ని నిర్వహించిన అనంతరం ఆలయ ఆవరణలో తిరిగి మరో మారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం 9గంటలకు విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. అనంతరం మహా అన్నదానం వితరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు తెలిపారు. ఆలయం ఆవరణలో పారిశుద్ధ్య ఇతర మౌలిక వసతుల కల్పనకు సంబందించి మధిర మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మొండితోక లత, కమిషనర్ అంబటి రమాదేవిలు చర్యలు చేపట్టగా మధిర సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వడ్డేపల్లి మురళి నేతృత్వంలో సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చ్వోలు, సిబ్బందికి, బందోబస్తు చర్యలు చేపట్టారు.

## విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు చర్యలు

**-పాఠశాల భవనాల నిర్మాణాలు సక్రమంగా అయ్యేలా సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తుండాలి**

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

మారుమూల ప్రాంతాల్లోని గిరిజన విద్యార్థుల యొక్క విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు వారికి అనుగుణంగా ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా నిర్మాణం చేపడుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రు అన్నారు. శనివారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో దుమ్ముగూడెం, ములకలపల్లి, మండలాల్లో కొత్తగా నిర్మాణం చేపడుతున్న ఈఎంఆర్‌ఎస్ భవనాల నిర్మాణాలపై సంబంధిత ప్రిన్సిపాల్, తహసిల్దార్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ తరపున ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ములకలపల్లి, దుమ్ముగూడెం మండలంలో నిర్మాణం చేపడుతున్నందున ఆ పాఠశాలలకు సరిపడా భూమి ఎంత ఉంది. దానికి సంబంధించిన హద్దులు, సరిపడా ఖచ్చితంగా ఉండి పాఠశాలలు త్వరతిగతిన పూర్తి అయ్యేలా పనులు వేగవంతం చేయాలని, సంబంధిత సిపిడబ్ల్యు డిపార్ట్మెంట్ వారికి సూచించారు. అలాగే విద్యార్థులకు అనుగుణంగా సరిపడ తరగతి గదులు, పాఠశాల చుట్టూ ప్రహారి గోడ, విద్యార్థులు అక్కడనే ఉండి చదువుకుంటున్నందున సరిపడా టాయిలెట్స్, బాత్రూములు, డైనింగ్ హాల్స్, డార్మెటరీ రూమ్స్, మంచినీటి సౌకర్యంత, డ్రైనేజీలు, అన్ని గదులకు కరెంట్ సౌకర్యం, అన్నియు సక్రమంగా నిర్మాణం అయ్యేలా సంబంధిత ప్రిన్సిపాల్‌లు దగ్గర ఉండి చూసుకోవాలని, విద్యార్థులకు మాత్రం ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలు నిర్మాణం చేపట్టేది ప్రభుత్వ భూములే కావున వాటికి సంబంధించిన ఆధారాలు, అన్ని సర్వే నెంబర్‌తో సహా సంబంధిత ప్రిన్సిపాల్ దగ్గర ఉంచుకోవాలని, రేపటిరోజు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి ఇన్చార్జి ఆర్‌సిఓ దేవిడ్‌రాజ్, ములకలపల్లి తహసిల్దార్ శేషగిరిరావు, దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రమోహన్, దుమ్ముగూడెం ప్రిన్సిపాల్ వీరస్వామి, ములకలపల్లి ప్రిన్సిపాల్ రాజేష్, సిపిడబ్ల్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాతినిధ్యాలను పరిష్కరించాలి : టిపిటిఎఫ్

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**

వివిధ సమస్యలపై చేసిన ప్రాతినిధ్యాలను పరిష్కరించాలని, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు బదిలీలు పదోన్నతుల షెడ్యూలు అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలని గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ఆర్.రమాదేవికి శనివారం వినతి పత్రం సమర్పించినట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్ తెలిపారు. ఈ సందర్భంగా జి.హరిలాల్ మాట్లాడుతూ.. ఏటిడిఓ భద్రాచలం, ఏజీహెచ్‌ఎస్ వద్ద మీడిసిలేరు, ఎస్‌సిఆర్‌పిలపై చేయబడిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని ఏజిహెచ్ఎస్ ఎల్సి రెడ్డిపల్లిలో గతం నుండి జరుగుతున్న సంఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని పిఎంఆర్సిలోని ఏపిఓఎమ్‌ఓను ఆదేవిధంగా ఒక సంవత్సరం కాలపరిమితి ఫైబడి పనిచేస్తున్న స్పోర్ట్స్ ఆఫీసర్ను వెంటనే డిప్టేషన్ నుండి విడుదల చేయాలని, కార్యాలయంలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులను డిప్యూటేషన్ నుండి విడుదల చేయాలని, 19 మంది సీఆర్టీలను విధులలోనికి తీసుకోవడం లాంటి అంశాలను చర్చించినటులన తెలిపారు. ప్రాతినిధ్యాలను పరిష్కరించని పక్షంలో నిరసన కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.రాజు, ఉపాధ్యాదర్శిని సంపాదకులు ఎం.రామాచారిలు పాల్గొన్నారు.



# క్యాన్సర్ స్క్రీనింగ్‌ను ప్రారంభం

## ఖమ్మం నగర మేయర్

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :

గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, గ్రేస్ జనరల్ హాస్పిటల్ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా 200మందికి మహిళ పారిశుద్ధ్య కార్మికులు మధుమోహం, రక్తపోటు, గుండె ఆరోగ్యం, ఊబకాయం, క్యాన్సర్ వంటి నాన్ కమ్యూనికేబుల్ వ్యాధుల (ఎన్‌సీడీలు) కోసం ఉచితంగా పరీక్షలు నిర్వహించిన గ్రేస్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు సుమారు 200మంది మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందించే మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గ్రేస్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్యాన్సర్ అనే మహమ్మారిని ఏ విధంగా నియంత్రించవచ్చు... క్యాన్సర్ వ్యాధులు




ప్రమాదకరమైన క్యాన్సర్లు కాదని ప్రతి క్యాన్సర్ వ్యాధికి చికిత్స ఉందని వారు తెలిపారు. భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని, ఖమ్మం ప్రజలు క్యాన్సర్ చికిత్స కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, మన కార్యాలయానికి వచ్చి అందరికి స్క్రీనింగ్ చేయిస్తున్నారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, గ్రేస్ జనరల్ హాస్పిటల్ వారు ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు అందుబాటులో లేని, ఖరీదైన క్యాన్సర్ సంరక్షణను తీసుకువస్తూ, ఆధునిక డయాగ్నస్టిక్‌తో కూడిన బస్సులో స్క్రీనింగ్ చేస్తూ ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించాలి... అందుకు ఆరోగ్యం సహకరించాలని ఆరోగ్య పరీక్షలు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పరీక్షలను చేయించుకోవాలని అన్నారు. మహిళా ఆరోగ్యవంతంగా ఉంటే కుటుంబం గాని, సమాజం గాని ఏ విధంగా అభివృద్ధి ఉంటుందో తెలిపారు. వారందరు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఉప మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, డా॥ వీరపునేని ప్రదీప్, క్యాన్సర్ సర్జన్ డా॥ శ్రీకాంత్, గ్రేస్ సర్వీస్ సొసైటీ బిషప్ జాకబ్ డా॥ చిన్నబాబు, సుంకవల్లి, డా॥ ప్రమీలారాణి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిరంజన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.




# సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీయాలి

## కాలానికి అనుగుణంగా విద్యావిధానం అవసరం

### హార్వెస్ట్ పాఠశాల 21వ వార్షికోత్సవ వేడుకలలో మంత్రి పువ్వాడ

ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :



స్థానిక హార్వెస్ట్ పాఠశాలలో 21వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖా మాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్, నగర పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, క్రెస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ డా॥7 వై నాగమణి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని



ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.... మారుతున్న పరిస్థితులకనుగుణంగా విద్యావిధానంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ బోధించాలన్నారు. విద్యార్థులకు బోధించే పద్ధతిలో పాఠం నేర్పిస్తే జీవితకాలం గుర్తుంటుందని సూచించారు. ప్రధానంగాఈ ఈ పద్ధతిని అవలంబించి



విద్యార్థులకు చదువు నేర్పిస్తే శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తి చూపుతారని తెలిపారు. చిన్నారులలో దాగి ఉన్న సృతనాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హార్వెస్ట్ ఇటువంటి కృషి జరపడం అభినందనీయమన్నారు. నగర పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్ మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక అవగాహన కల్పించవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై ఉందన్నారు. చిన్నారులను పూర్తి వ్యక్తిత్వం గల వారిగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించటానికి ఆయా పాఠశాలల యాజమాన్యాలు కృషి చేయాలన్నారు. పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు సమయం వచ్చిందని హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుతి అన్నారు. రేపటి తరానికి కావాల్సిన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థినీ, విద్యార్థులు సమాయత్తం కావాలన్నారు.

# ర్యాంకు సాధించే దిశగా ఖమ్మం కార్పొరేషన్

## నగర మేయర్

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :

స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో మొదటి ర్యాంకు సాధించే దిశగా ఖమ్మం కార్పొరేషన్ ముందంజలో ఉండాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ శనివారం పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా ఈసారి ఖమ్మం నగరం ఓడీఎఫ్‌ప్లస్ దిశగా అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం ఓడిఎస్ ప్లస్‌గా సాధించే దిశగా ఎస్ఎఫ్‌టీపీ ప్లాంటును 59వ డివిజన్ దానవాయిగూడెం నందు ఎకరం స్థలంలో ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ అండర్ టేకింగ్‌లో 16ప్రైవేట్ సెప్టిక్ ట్యాంకు వాహనాలను ఏర్పాటు చేసి వారికి లైసెన్సులు ఇచ్చి మిషన్‌రేల ద్వారా సెప్టిక్ ట్యాంకులను ఏ విధంగా క్లీన్ చేయాలని, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో శిక్షణ ఇచ్చి వారిలో సెప్టిక్ ట్యాంకులను మిషనరీ ద్వారా లివక్ట చేసి దానవాయిగూడెం ప్లాంటులో ఎరువుగా తయారు చేసి హరితహారం మొక్కలను ఎరువుగా వాడే విధంగా మన ముందుకు వెలుతున్నాము. అదే విధంగా త్రపి ఒక్క ఇంటి నుండి సెప్టిక్ ట్యాంకులను ప్రతి 3సంవత్సరాలకు ఒకసారి క్లీన్ చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 14420ను అందుబాటులో ఉంటుంది. ఈ నెబరుకు ఫోన్ చేసి మన యొక్క సెప్టిక్ ట్యాంకును డ్రైనేజీలను క్లీన్ చేసుకొనుట కొరకు ఉపయోగించుకోవాలని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ఈసారి గార్బేజ్ ఫ్రీ సిటీ 3స్టార్ రేటింగ్‌కు ఖమ్మం కార్పొరేషన్ సన్నిద్దం అవుతుంది. అందులో భాగంగా ఎక్కడ చెత్త పాయింట్లు లేకుండా చూడటం డ్రైన్స్‌లలో చెత్త లేకుండా చూసుకోవడం పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవటం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం సుందరీకరణ మొదలైన అంశాలపై దృష్టి సారించాలని, స్వచ్ఛ పర్వేక్షణలో ర్యాంకులు సాధించుట కోరకు అందరూ ఉద్యోగ యంత్రాంగం ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో మురికి కూపంగా ఉన్న గోల్లపాడు ఛానల్‌ను ఎంతో సుందరీకరణ చేసి పార్కులను ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణ ఏర్పాటు చేసినందుకు గాను వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గొల్లపాడు ఛానల్ ఆదునికరణకు స్వచ్ఛ సర్వేక్షన్‌లో పస్ట్ ర్యాంకు రావాలని కోరారు.

# ఉచిత శిక్షణలను గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం, ప్రభాతవార్త :

సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ పోటీ పరీక్షలలో మెయిన్స్ పరీక్షల కొరకు ఇస్తున్న ఉచిత శిక్షణలను గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అందరూ ఉద్యోగాలు సంపాదించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ విద్యార్థులకు సూచించారు. శనివారం ఉదయం ఐటిడిఏ ప్రాంగణంలోని పీఎంఆర్సీ భవనంలో గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు నిర్వహిస్తున్న విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చి ప్రస్తుతం పోలీస్ వాఖలో బెటాలియన్సలో చాలా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, దానికి తగినట్లు విద్యార్థులు అందరూ శిక్షణలను బాగా తీసుకుని అందరూ ఉద్యోగాలు సంపాదించాలని, అందుకు తగ్గట్లు ఫ్యాకల్టీలు సూచిస్తున్న సలహాలు, సూచనలను శ్రద్ధతో విని పరీక్షలు బాగా రాయాలని అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా పీడీలు సూచించిన విధంగా వ్యాయామము చేస్తూ ఉండాలని,



సమయానుకూలంగా పౌష్టికరమైన ఆహారము అందిస్తున్నందున దానిని విద్యార్థులు సమయపాలన పాటించి క్లాసులకు హాజరై 60 రోజుల ఈ శిక్షణను ఉపయోగించుకుని పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. శిక్షనకు సంబంధించిన ఏమైనా మెటీరియల్స్ అవసరమైతే తప్పకుండా అందిస్తామని, అందుకు దానికి సంబంధించిన ప్రతిపాదనలు తనకు సమర్పించాలని ఏసీ ఎంవో రమణయ్యకు ఆదేశించారు. అనంతరం పిఎంఆర్సి లోని అదనంగా ఉన్న గదులను పరిశీలించి విద్యార్థుల సంఖ్యను బట్టి క్లాస్ రూములను పెంచాలని బాలికలకు, బాలురలకు వేరువేరుగా క్లాసులు నిర్వహించాలని, రూములో ఏమైనా రిపేరు ఉంటే వాటిని మరమ్మత్తులు చేయిస్తామని, పీఎంఆర్సిలోని మొత్తం రూములను శుభ్రం చేయించి అన్ని రూములకు పెయింటింగ్ వేయిస్తామని దానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే తనకు సమర్పించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రమాదేవికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటిడీఓ నర్సింగరావు, అసిస్టెంట్ ఏసీఎంఓ బావసింగ్, కేర్ టేకర్ సర్వేశ్వర దొర, ఫ్యాకల్టీ సతీష్, పీఈటీ వెంకటేశ్వర్‌రావు, పిఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# గ్లోబల్ కంపెనీతో చర్చలు సఫలం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా గ్లోబల్ కోల్ వాషరీ ప్లాంట్ యాజమాన్యంతో కార్మికుల సమస్యలపై సీపీఐ, ఏఐటీయూసీ జరిపిన చర్చలు సఫలమైనట్లు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఆర్.లక్ష్మీనారాయణలు తెలిపారు. శనివారం వారు కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో చర్చలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బోనస్, గ్రాడ్యుటి, పీఎఫ్ తదితర డిమాండ్లపై చర్చించడం జరిగిందన్నారు. గ్రాడ్యుటీ రూ.40 వేలు, పది రోజుల జీతం, మస్టర్లు, బోనస్, స్టిచింగ్ చార్జి వంటి ఇతర డిమాండ్లను



యాజమాన్యం అంగీకరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ అసిస్టెంట్ మేనేజర్ మధుసూదన్, కాంట్రాక్టర్ పిట్ట ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు అక్కి నర్సింహారావు, గ్లోబల్ కార్మికులు చంద్రశేఖర్, రమేష్, వేణు, శ్రీధర్, వినోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ బాలికల హైస్కూల్‌లో ఆయుర్వేద హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:*



మణుగూరు మండల కేంద్రంలోని ఆశ్రమ గిరిజన బాలికల హైస్కూల్ నందు శనివారం అశ్వాపురం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్య అధికారి డాక్టర్ జి.అరుణ ఆధ్వర్యంలో ఆయుర్వేద హెల్త్ క్యాంపు నిర్వహించారు. విద్యార్థినీలకు డాక్టర్ అరుణ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. తొలుత ఆయూష్ ఆరోగ్య కరదీపికలు ఉపాధ్యాయులకు అందించి ఆయూర్వేద జీవన శైలి, ఔషదాల విశిష్టత వివరించినట్లు తెలిపారు.

## బాలవెలుగుకు వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:*



మణుగూరు మండల కేంద్రం సంతోష్‌నగర్‌లోని బాలవెలుగు పాఠశాలకు మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 రక్షణ విభాగం ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం 125 కేజీ బియ్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పీకే ఓసీ సేఫ్టీ అఫీసర్ ఎం.లింగబాబు, జి.వరుణ్, ఎండీ పర్వేజ్, కార్తిక్, ఉపేందర్, బిక్షపతి, శేషగిరి, నర్సయ్య, కృష్ణ, అరుణాచారి, లింగమూర్తి, శ్రావణ్‌కుమార్, విమల్ కుమార్, రాంబాబు, శివకుమార్, సతీష్‌కుమార్, బాలవెలుగు పాఠశాల నిర్వహకులు బి.జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత మాస్టర్స్ చాంపియన్స్‌లో సత్తాచాటిన చంద్రకళ

*అశ్వాపురం,ఫిబ్రవరి04,ప్రభాతవార్త.*




హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 2నుండి జరుగుతున్న అఖిల భారత మాస్టర్స్ చాంపియన్స్ లో అశ్వాపురం నివాసి మెర్వినేని చంద్రకళ సత్తా చాటి హేమర్ త్రో,డిస్క్ త్రో,జావెలిన్ త్రో విభాగా లలో ప్రధమస్థానంలో నిలిచి బంగారుపతకం సాధించింది. అంతేకాక షార్ట్‌పుట్, 100మీటర్ల పరుగు పందెంలో ద్వితీయస్థానంలో నిలిచి కొరియాలో జరిగే అంతర్జాతీయ మాస్టర్స్ చాంపియన్స్ పోటీలకు ఎంపికైంది.ఈ సందర్భంగా పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య,ఎంపీపీ ముత్తినేని సుజాత ఆమెకు శుభాకాంక్షలు తెలిపి,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని తెలిపారు.

## బహుమతులు అందించడం అభినందనీయం

**-మణుగూరు డిఎస్పి ఎస్వీ రాఘవేంద్రరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:*



మారుమూల ప్రాంతం మణుగూరులో స్వశక్తితో ఇతర కార్పొరేట్ కంపెనీల తాకిడి తట్టుకుని ఈ ప్రాంతం ప్రజలకు తనవంతుగా రవళి సెల్ పాయింట్ ఆధ్వర్యంలో బంపర్ డ్రా పేరుతో ఖరీదైన బహుమతులు అందించడం అభినందనీయమని మణుగూరు డిఎస్పి ఎస్వీ రాఘవేంద్రరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలోని రవళి సెల్ పాయింట్ 100 రోజుల బంపర్ డ్రా కార్యక్రమంలో పాల్గొని డ్రాలోని మొదటి విజేత మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్ గ్రామానికి చెందిన కూరపాటి పవన్‌కు బహుమతిగా హీరో హెచ్‌ఎఫ్ డిలక్స్ ద్విచక్రవాహనాన్ని అందజేశారు. ఈ డ్రాలో రెండు, మూడు, నాలుగు, ఐదు బహుమతులు వన్‌గ్రామ్ గోల్డ్ కాయిన్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయ్యే రోజులు రవళి సెల్ పాయింట్ మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు దోసపాటి నాగేశ్వరరావు, బేతంచెర్ల వెంకటేశ్వర్లు, రంగారావు, రాంగా శ్రీనివాసరావు, వట్టం రాంబాబు, భూక్య ప్రసాద్, సెల్ పాయింట్ యాజమాని పసునూరి రాము, యాదరిగి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:*

మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపుల ఆక్రమించి కొందరు ఇంటి యాజమానులు చిరు వ్యాపారులకు అద్దెకు ఇస్తున్నారని, ఎవరైనా ప్రధాన రహదారి ఆక్రమిస్తే చర్యలు తప్పవని మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీ కృష్ణ హెచ్చరించారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలో రోడ్డుకు ఇరువైపు ఉన్న ఆక్రమణలను తొలగించారు. డైనేజీలు దాటి దుకాణదారులు ముందుకు రావద్దని అన్నారు. కొందరు దుకాణదారులు, ఇంటి యాజమానులు ముందు స్థలం ఆక్రమించి చిరువ్యాపారులకు అద్దెకు ఇచ్చి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని అన్నారు. అద్దెలు వసూళ్లు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరులో పర్యటించిన ఆర్డీవో

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:*



మణుగూరు మండలంలో భద్రాచలం ఆర్డీవో రత్నకళ్యాణి శనివారం పర్యటించారు. తొలుత మండలంలోని తొగ్గూడెం సమ్మక్క సారక్క ఆలయాన్ని సందర్శించారు. అనంతరం మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిలోని జీసీసీఎఫ్‌పీ దుకాణాన్ని తనిఖీ చేశారు. అదే విధంగా మండలంలోని గుట్ట మల్లారంలో సర్వే నెం.49 భూమిని పరిశీలించారు.



ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.నాగరాజు, ఆర్ఐలు ఆర్.శ్రీనివాస్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*జఫర్‌గడ్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :*

మండలంలోని షాపెల్లి గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు ఎనగందుల గిరిధర్‌రెడ్డి అనారోగ్యంతో మరణించడంతో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య గిరిధర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, మహేందర్‌రెడ్డి, పెండ్లి స్వామి, గ్రామసర్పంచ్ మండల అండాలు యాదగిరి, మార్కెట్ డైరెక్టర్ రాజ్‌కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.


## మల్కాపూర్‌లో తాగునీటికి రెండులక్షల జడ్పీనిధులు అందచేత

*చిల్పూర్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :*

మండలంలోని మల్కాపూర్ గ్రామాభివృద్ధిలో భాగంగా తాగునీటి సమస్య పరిష్కారం తీర్చేందుకు జడ్పీనిధుల ద్వారా మంజూరైన రెండులక్షల నిధుల ప్రొసిడింగ్ పత్రాన్ని గ్రామశాఖ అధ్యక్షులు మాధవరెడ్డికి జనగామ జడ్పీచైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో మంతెన రాజు తదితరులు పాల్గొన్నారు.

# దళిత వాడలో విద్యుత్ తీగలు తొలగించడంలో ఆంతర్యం ఏంటి ?

**-విద్యుత్ తీగలు తొలగించినప్పుడు విద్యుత్ స్థంబాలు మాత్రం ఎందుకు వదిలేశారు**



మంగపేటరూరల్, ప్రభాతవార్త : మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలో విజయరావుపేట కాలనీలో పలు చోట్ల విద్యుత్ తీగలు విద్యుత్ శాఖ అధికారులు కటింగ్ చేసి తీసుకెళ్ళారు. ఆ సంబంధిత లైన్‌లో ఉన్న బాధిత విద్యుత్ వినియోగదారులు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలం క్రితం అప్పటి విద్యుత్ శాఖ లైన్మెన్ విద్యుత్ తీగలు కట్ చేసుకుని వెళ్ళారని, అలా కట్ చేసి తీసుకెళ్తున్న సమయంలో ఎందుకు కట్ చేసి తీసుకెళ్తున్నరని తమకు విద్యుత్ సరఫరా ఎలా అని ప్రశ్నించగా .. ఈ లైన్ కింద ఒక్కటే మీటర్ ఉపయోగంలో ఉంది. మిగతావారు కూడా మీటర్ కట్టుకుంటే అప్పుడు కనెక్షన్ ఇస్తాం అని విద్యుత్ తీగలు తీసుకుని వెళ్ళారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఎన్నోసార్లు మాకు విద్యుత్ సరఫరా సమస్య ఉందని, దయచేసి మాకు లైన్ కనెక్షన్ ఇవ్వమని ఎంత మొరపెట్టుకున్నా ఇప్పటికి కనికరించి కనెక్షన్ ఇవ్వలేదని, ఇంటి పక్కనే ఉన్న విద్యుత్ స్థంభంకి ఉన్న కనెక్షన్ కట్ చేయడం వలన దాదాపు 200ల మీటర్ల దూరం ఉన్న విద్యుత్ స్థంభంకి కనెక్షన్ తీసుకోవడం జరిగిందని అంతదూరం నుండి విద్యుత్ తీగ కనెక్షన్ లాగడం వలన వేరే వారి ఇంటిపై నుండి విద్యుత్ తీగలు వస్తున్నాయని, అలా రావడం వలన వారు మా ఇంటిపై నుండి తీగలు వెయ్యకూడదని, వారు గొడవ పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేరే విధంగా తీగలు వేయడం వలన అదనంగా ఇంకో 50 మీటర్లు వైరు అదనంగా పడుతుందని, ఇంటి పక్కనే 200ల మీటర్ల దూరంలో ఉన్న విద్యుత్ తీగలు కట్ చేయడం వలన మాకు 200ల మీటర్ల విద్యుత్ తీగలు అవసరం పడుతున్నాయని, అంత దూరం నుండి విద్యుత్ తీగలు వేయడం వలన మధ్యలో ఉన్న పెద్ద పెద్ద వృక్షాలకు తగిలి వర్షాకాలం, ఎండాకాలం వచ్చే గాలుల వలన వృక్షాలు అటు ఇటు ఊగి తీగలు తెగిపోతున్నాయని, మరి వర్షాకాలం విద్యుత్ అంతరాయం పెద్ద సమస్యగా మారుతుందని ఆందోళన చెందుతున్నారు. ఒకటే మీటరు ఉపయోగంలో ఉందని, తీగలు కట్ చేసి తీసుకెళ్ళిన విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్థంబాలను ఎందుకు వదిలేశారు .. ? మరి వాటిని కూడా తీసుకెళ్ళొచ్చుగా ..? విద్యుత్ తీగల అయితే వేరొక చోట ఉపయోగించవచ్చని అదేవిద్యుత్ స్థంభం తీసుకెళ్ళాలి అంటే అది తవ్వి తీసుకెళ్ళాలి .. ఇదంతా మళ్లీ ఖర్చుతో కూడుకున్నదని విద్యుత్ స్థంబాలను మాత్రం వదిలేసి తీగలను తీసుకెళ్ళారు. ఈ సమస్యపై విద్యుత్ అధికారులను ప్రశ్నించడానికి భయంగా ఉంది. కరోనా సమయంలో లాక్‌డౌన్ అమలులో ఉన్నప్పుడు విద్యుత్ అధికారి నిబంధనలకు విరుద్ధంగా బయట తిరుగుతున్నాడని పోలీసు శాఖ వారు అతనిపై చర్యలు తీసుకోగా వారు పోలీసు స్టేషన్ విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పోలీసు వారికే విద్యుత్ నిలిపివేసిన వారు మాలాంటి దళిత సామాన్యులం విద్యుత్ శాఖ అధికారిని ప్రశ్నిస్తే మాకు విద్యుత్ ఇక ఇవ్వరేమో అని భయంతో వారిని గట్టిగా ప్రశ్నించలేకపోతున్నాం అనే భయానికి గురుపుతున్నారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి తిరిగి విద్యుత్ తీలు కనెక్షన్ ఇప్పించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని విజయరావుపేట కాలనీకి చెందిన దళిత బాధితులు ఉన్నత అధికారులను కోరుతున్నారు.

**-విద్యుత్ తీగలు కట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి**
**-బాధితుడు తోకల నర్సింహారావు**



విద్యుత్ తీగలు తీసుకెళ్ళడం వలన ఇంటి పక్కనే ఉన్న విద్యుత్ స్థంబానికి విద్యుత్ లేక సరఫరా లేక దూరంగా ఉన్న విద్యుత్ స్థంబం నుండి తీసుకోవడం జరిగింది. ఇలా దూరంగా ఉన్న విద్యుత్ స్థంభాల నుండి సరఫరా తీసుకోవడం కొరకు నాకు రూ.250 మీటర్ల విద్యుత్ తీగ అదనంగా అవసరం. రోజువారీ కూలీకి వెళ్తే మాపై ఇలా అధికారులు భారాలు పెట్టడం వలన కుటుంబం గడవడానికి భారంగా మారుతుంది. అంతేకాకుండా వర్షాకాలంలో వచ్చే గాలి వానలకు, ఎండాకాలం గాని దుమ్ములకు చెట్లు అటూ ఇటూ ఊగి విద్యుత్ తీగ తెగి ఇబ్బందులకు పాలువుతున్నాము. ఏదైనా ప్రాణ నష్టం జరిగితే ఎవరు మాకు దిక్కు. దీనంతటికి మూలమైన విద్యుత్ తీగలు కట్ చేసి తీసుకెళ్లిన వారిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని. మాకు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని కోరుతున్నాను.

# పాదయాత్రను విజయవంతం చేయండి

గార్ల, ఫిబ్రవరి4 (ప్రభాతవార్త): బయ్యారంలో ఉక్కుపరిశ్రమను ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బయ్యారం నుండి హైదరాబాద్ వరకు జరిగే నిర్వహించే ఎర్రదండు లాంగుమార్చు పాదయాత్రను విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బి.విజయసారథి కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో దార్లనగేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బిజెపి కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8యేండ్లు కావస్తునా తెలంగాణ విభజన హామీలు,



బయ్యారం ఉక్కుపరిశ్రమ, కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, ములుగు గిరిజన యూనివర్సిటీ హామీలను అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రప్రభుత్వం పోడురైతులకు హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విభజన హామీలు అమలు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో బయ్యారం నుండి హైదరాబాద్ వరకు తలపెట్టనున్న ఎర్రదండు లాంగ్‌మార్చ్ మహాపాదయాత్రలో వేలాది తరలి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏపూరి బ్రహ్మం, సిపిఐరాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు సారిక శ్రీనివాస్, రాగంరమేష్, కృష్ణమూర్తి, మాగం లోకేష్, ధరావత్‌వీరన్న, ఇరుగు వెంకటేష్, ధూపాటి జనార్ధన్, బైరోజు శ్రీనివాస్, చిరుమర్తి నాగరాజు, పచ్చిపాల నాగయ్య, దూపాటి పురుషోత్తం, రాగంరాము, శివ, ప్రవీణ్, తదితరులున్నారు.

## జనం నుండి వనం చేరిన సమ్మక్క సారలమ్మలు



కన్నాయిగూడెం, ప్రభాతవార్త :: కన్నాయి గూడెం మండలంలో ఐలాపూర్‌లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీసమ్మక్క సారలమ్మ జాతర ఘనంగా ముగిసింది. సమ్మక్క పూజారి మల్లెల రవి మాట్లాడుతూ .. సమ్మక్క సారలమ్మల జాతరకు రూ.3లక్షల జనాభా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారన్నారు. అనంతరం పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవార్లను వనంలో విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పూజారి మల్లెల యాదగిరి, రాఘవయ్య, లక్ష్మయ్య, శివ, వడ్డెల కుర్సం చొక్కారావు, రాంబాబు, వినోద్, వెంకటయ్య, పెసా కార్యదర్శి ఆలం నాగేష్, యూత్ అధ్యక్షులు పీరిల సురేష్, కోడె సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ మహమ్మారిని తరిమికొడదాం

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం వరంగల్‌లోని దామెర ప్రాంత పరిధిలో ఉన్న ప్రతిమ క్యాన్సర్ హాస్పటల్‌లో డాక్టర్ బోయినపల్లి ప్రతీక్ డైరెక్టర్ ఆఫ్ ప్రతిమ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ వారు నిర్వహించిన, క్యాన్సర్ అవగాహన సదస్సుకు విశిష్ట అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి లీగల్ అథారిటీ సెక్రటరీ చైర్మన్ వరంగల్ రాధాదేవి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రపంచం మొత్తం ఎదుర్కొంటున్న మహమ్మారి క్యాన్సరని ఇప్పుడున్నటువంటి జీవిన విధానం ఆహారపు అలవాట్లు అధిక ఒత్తిడి, రసాయన ఎరువుల వాడకం, జంక్ ఫాస్ట్ ఫుడ్స్, ఇలాంటివెన్నో కారణాల వల్ల క్యాన్సర్ ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, ఎన్నో రకాల క్యాన్సర్లను తొలిదశలో గుర్తిస్తే నివారించవచ్చని డాక్టర్లు చెప్పున్నారని వివరించారు. ఇప్పుడు వరంగల్‌లో ప్రపంచస్థాయిలో అత్యాధునిక సదుపాయాలతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో కూడిన ఇంత పెద్ద ఆస్పత్రి రావడం మన




వరంగల్ ప్రజల అదృష్టమని ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం రోజున ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ వారు ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంతోపాటు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అభినందించదగిన విషయమని ఆమె కొనియాడారు. ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్, మెడికల్ ఆంకాలజిస్ట్ రాహుల్ నారాయణ మద్ది మాట్లాడుతూ క్యాన్సర్ అనేది శరీరంలోని సాధారణ కణాల సమూహంలో మార్పులు అనియంత్రిత, అసాధారణ పెరుగుదలకు దారితీసినప్పుడు సంభవించే ఒక వ్యాధని, ఇది కణుతులను ఏర్పరుస్తుందని, ఈ కణుతులు పెరగడం ద్వారా సాధారణ కణజాలంలోకి, రక్తప్రవాహం శోషరస వ్యవస్థల ద్వారా శరీరంలోని ఇతర భాగాలకు వ్యాప్తి చెందుతాయని, జీర్ణ నాడీ, ప్రసరణ వ్యవస్థలను ప్రభావితం చేయవచ్చు, శరీర పనితీరు ప్రభావితం చేసే హార్మోన్లను విడుదల చేయవచ్చని ఆయన తెలియజేశారు. అదేవిధంగా క్యాన్సర్‌లోని రకాలను గురించి మాట్లాడుతూ, క్యాన్సర్ కణితులను మూడు గ్రూపులుగా విభజించవచ్చని అన్ని రకాల క్యాన్సర్లు ప్రాణాంతకం లేదా ముందస్తు క్యాన్సర్లని అలాగే అన్ని రకాల క్యాన్సరు ప్రాణాంతకం కావని, ముందుగానే తెలుసుకుంటే నివారించవచ్చని తెలిపారు. క్యాన్సర్‌ను ఎలా గుర్తించాలనే అంశం పై ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సర్జికల్ ఆంకాలజిస్ట్, డాక్టర్ అవినాష్ తిప్పని మాట్లాడుతూ రొటీన్ స్క్రీనింగ్ లాంటి సీటీఎంఆర్ఐ న్యూక్లార్, బోన్‌స్కాన్, అల్ట్రా సౌండ్ మొదలైన స్కానింగ్‌ల ద్వారా ముందస్తుగా క్యాన్సర్‌ను గుర్తించడం వీలవుతుందని చెప్పారు. ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ అత్యాధునిక సాంకేతికతతో ఏర్పాటు చేయబడిందని ఇందులో ట్రిపుల్ ఎఫ్ టెక్నాలజీ కలిగిన ఐఎంఆర్టీ,ఐజీఆర్టీ, వీఎంఏటీ, ఎస్ఆర్ఎస్, ఎస్బీఆర్టీ, రేడియేషన్, బ్రేకిథెరపీ, టైమ్ ఆఫ్ ఫ్లైట్ టెక్నాలజీతో కూడిన పెట్ సిటీ స్కాన్, రొమ్ము క్యాన్సర్ వైద్యం కోసం 3డి డిజిటల్ మెమోగ్రామ్ స్టీరియోటాక్టిక్ బయాప్సీ, కార్ల్‌స్టోర్ట్ రుబినా 3డి-4కె ఐసిజి లాపరోస్కోపీతో కూడిన స్టేట్ ఆఫ్ ఆర్ట్ మాడ్యులార్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, ఎండో అల్ట్రాసౌండ్, న్యారో బ్యాండ్ ఇమేజింగ్, ఎండోస్కోపి, ఇఆర్‌సిపి అని తెలియపరిచారు. ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించడం మాకు ఎంతగానో సంతోషంగా ఉందీ, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో మా ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఎప్పుడు ముందుంటుందని, భవిష్యత్తులో ఇటువంటి అవగాహన కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని డాక్టర్ అవినాష్ తిప్పని అన్నారు. ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ నిర్వహించిన ఈ క్యాన్సర్ అవగాహన సదస్సుకి జె. ఉపేందర్ రావు సీనియర్ సివిల్ జడ్జ్, కమ్ సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్, ఎం. కృష్ణమూర్తి ప్రిన్సిపల్, జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కమ్ చైర్మన్, జిల్లా న్యాయ సేవల అథారిటీ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సులో డాక్టర్ హర్షిని ఇండోవెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ సుమిత్ర, డాక్టర్ వినీత్, డాక్టర్ అనిల్ జంపాని, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ హజరత్ నంద్యాల, డాక్టర్ అభినవ్ క్యాన్సర్ అవగాహనపై ప్రసంగించారు. ఈ సదస్సుకు ప్రముఖ వైద్య కళాశాలల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# రంగనాద ఆశ్రమంలో సాయినాధుని పాదుకలు





*దమ్మపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామంలో గల రంగనాధ ఆశ్రమానికి భక్తులు దర్శించుకునేందుకు సాయిబాబ పాదుకలను తీసుకురావడం జరిగింది. శనివారం ఊరేగింపుగా ఆశ్రమానికి పాదుకలను తీసుకురాగా విషయం తెలుసుకున్న భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సాయినాదుని పాదుకలను దర్శించుకున్నారు. మద్యాహ్నం ఆశ్రమంలో వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయినాదుని పాదకలను మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, సొసైటీ అద్యక్షులు రావు జోగేశ్వరావు తదితరులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగనాద ఆలయ స్థాపకులు రంగనాథ స్వామీజి, కూకలకుంట శ్రీదేవి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో 200ల రోజుల పనిదినాలు కల్పించాలి



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*
మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా 200ల రోజులు పనిదినాలు కల్పించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘ మండల కమిటీ డిమాండ్ చేసింది. కేంద్ర బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకానికి నిదులు తగ్గించడాన్ని వ్యతిరేకిస్తూ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. భారీగా నిధులు తగ్గించడం ప్రజల ఉపాధిని గండికొట్టే చర్యగా తాము భావిస్తున్నా మన్నారు. కావున ప్రభుత్వం ఉపాధిహామీకి రూ.2లక్షల68వేల కోట్ల నిధులు కేటాయించాలని, పనిప్రదేశంలో కార్మికులకు సౌకర్యాలు కలి ం చాలని, ఉపాధి కూలీలకు ప్రమాధభీమా కల్పించాలని డిమాండ్ చేశారు.

## పోరాట ఫలితామే జీవో నెంబర్ 8 విడుదల



*అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*
మద్యాహ్నబోజన కార్మికుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన అలుపెరుగని పోరాట ఫలితమే ప్రభుత్వం జీవో నెంబర్ 8 విడుదల చేసిందని సిఐటియు జిల్లా నాయకులు పిట్టల క్రమంలో కనకమ్మ, రాములమ్మ, యామిని తదితరులు పాల్గొన్నారు.

## పేట సిహెచ్‌సిలో నేటి నుండి శస్త్రచికిత్సలు

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల కమ్యునిటి హెల్త్ సెంటర్‌లో నేటి నుండి అనగా ఆదివారం నుండి శస్త్రచికిత్సలు ప్రారంభించడం జరుగుతుందని వైద్యాధికారి పూర్ణచంద్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ప్రత్యేక చొరవతో, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రవిబాబు ఆదేశాల మేరకు పలు రకాలకు చెందిన



కుటుంబ నియంత్రణ, హర్నియా, హైడ్రోసిల్, ఫైల్స్ ఫిస్టులా, హిస్టేక్టమీ, లైపోమా తదితర శస్త్రచికిత్సలు నేటి నుండి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు. శస్త్ర చికిత్సల కోసం డాక్టర తిలక్ ఎంఎస్ జనరల్ సర్జన్‌ను నియమించినట్లు తెలిపారు. జనరల్ సర్జన్ 24గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంటారని అన్నారు.

## భూమి విషయంలో మోసం చేసిన వ్యక్తిని అరెస్టుచేసిన పోలీసులు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :*
జనగామ జిల్లా ఎర్రగొల్లపహాడ్‌కు చెందిన హనుమండ్ల కిరణ్‌రెడ్డి అనే వ్యక్తి తాను అమెరికా వెళ్లడంకోసం రెవెన్యూరికార్డులు అవసరం ఉందని చెప్పి మండలంలోని మేకలగట్టు గ్రామపంచాయతీ పరిధిలోగల నక్కబొక్కల తండాకుచెందిన కొంతమంది రైతుల వద్దనుంచి రెవెన్యూ రికార్డు చేయించుకుని రైతులను మోసగించి ఆ రికార్డుల్ని మళ్లీ హైదరాబాద్‌కు చెందిన మల్లికార్జునరావు అనే వ్యకినతకి రికార్డుచేసి అతనికి భూమిని చూపించకుండా మోసపూరితంగా వ్యవహరించి తప్పించుకుని తిరుగుతున్న కిరణ్‌రెడినడపై బాధితు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు శనివారం అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇతనిపై గతంలో రైతులు ఇచినచన ఫిర్యాదు మేరకు మరో రెండుకేసులు సైతం నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ అండగా ఉంటుంది



*బచ్చన్నపేట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :*
ప్రతీ కార్యకర్తలకు, నాయకులకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి అన్నారు. కార్యకర్తలను ఆదుకుంటున్న మాజీ టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఇటీవల మరణించిన తమ్మడపల్లి గ్రామనివాసి కాంగ్రెస్ కార్యకర్త మోత్కూరు యాదగిరి, నక్కవానిగూడెం బొట్టు రామమ్మలకు బియ్యం పంపిణీ చేసి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కిసాన్‌స్టేట్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, అల్వాల ఎల్లయ్య, సానికరాజు,బోడబట్ల ఐలయ్య, పట్టణ అధ్యక్షుడు మహాత్మాచారి, నిమ్మకరుణాకర్‌రెడ్డి, అబ్బసాని కుమార్, కొయ్యడ శ్రీనివాస్, జంగిలి నరేష్, లక్కుర్సు వెంకటేశ్, రాజు, హరీస్, శ్రీనివాస్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారునికి ఆర్థికసహాయం అందచేత



*రఘునాథపల్లి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :*
మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు కళ్లెం నవీన్ గత సంవత్సరం డిసెంబరులో జనగామ మినీస్టేడియంలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ అండర్ 16 సంవత్సరాల వయసు విభాగంలో 1600మీటర్ల పరుగు పందెంలో మొదటిస్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. నవీన్ కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి వెళ్లే స్థోమత లేదనే విషయం తెలుసుకున్న వెల్ది ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రూ.2500, మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులు రూ.2వేలు అందచేశారు. .జాతీయ స్థాయి పోటీలకువెళ్లేక్రీడాకారుడికిఆర్థికసహాయంచేయాలని కోరుతున్నారు.

## విద్యార్థినిలకు కరాటిపై శిక్షణ తరగతులు



*దమ్మపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థినిలకు కరాటిపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థినిలకు ఆత్మస్థైర్యం పెంపొందించే క్రమంలో కరాటి క్లాసుల నిర్వహణకు శ్రీకారం చుట్టడం జరిగింది. దీని వలన విదార్థినిల్లో ఆత్మస్థైర్యం పెంపుదల అవుతుందని అన్నారు. ఆత్మరక్షణ కొరకు కరాటే క్లాసులు ఎంతగానో ఉపయోగ పడతాయని శిక్షకుడు తెలిపారు.

## ఉపాధిహామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలి



*దమ్మపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*
ఉపాధిహామీలో బడ్జెట్ పెంచి ప్రతీ కార్మికుడికి 200ల రోజులు పనిదినాలు కల్పించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. శనివారం దమ్మపేటలో ప్రదర్శన నిర్వహించి ఎంపిడిఓ కార్యాలయం ముందు దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు, కూలీలు పట్టణాలకు వలస పోకుండా నియంత్రించడానికి గ్రామాల్లో ఉపాధిని కల్పించే అమలౌతున్న దానిలో కొన్ని లోపాలు ఉన్న గత 17 సంవత్సరాలుగా కూలీలకు కొంతమేరకైనా ఉపాధి దొరుకుతుందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రతీ ఏడాది ఉపాధిహామీకి బడ్జెట్‌లో నిధులు తగ్గించుకుంటూ వస్తుందని దీని వలన కూలీలు పనులకు దూరమౌతారని అన్నారు. బడ్జెట్‌లో నిధులు పెంచి 200ల రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తోడెం దుర్గమ్మ, వగ్గెల ప్రసాద్, వాడె జోగారావు, వగ్గెల పాపారావు, కుర్సం సునీత, కాక వెంకటేష్, లక్ష్మయ్య, వీరభద్రం, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్లగుంపులో ఘనంగా ప్రతిష్ఠా వేడుకలు



*దమ్మపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని చిల్లగుంపు గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండరామ ఆలయంలో శ్రీ కోదండరామ, శ్రీ ముత్యాలమ్మ తల్లి, బొడ్డు రాయి ప్రతిష్ఠ వేడుకలు శనివారం వేదమంత్రాల నముడ వైభవోపేతంగా జరిగింది. కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వరావు, వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు సోయం వీరభద్రం, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు హాజరయ్యారు.

# 10వ తేదీ నుంచి 3 జిల్లాల స్థాయి కబడ్డీ టోర్నమెంటు



**కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 4**

మహాశివరాత్రి పర్వదిన సందర్బంగా ఎర్రబోడు గ్రామం కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో 3 జిల్లాల స్థాయి కబడ్డీ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్, మేనేజ్ మెంట్ చైర్మన్ కురసం సత్యనారాయణ తెలిపారు. కారేపల్లిలో శనివారం మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల స్థాయి కబడ్డీ టోర్నమెంటు పిబ్రవరి 10నుండి 12వరకు ఎర్రబోడు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన కబడ్డీ ఆటకు ప్రాదాన్యత నిస్తూ యువకులకు అవకాశం కల్పించే క్రమంలో ఈ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని మ్యాచ్‌లు డే నైట్ మ్యాచ్‌లుగా నిర్వహించబడతాయన్నారు. ఎంట్రీ పీజు రూ. 600లు ఉంటుందని చెప్పారు. ప్రధానంగా ఏ గ్రామ పంచాయతీ క్రీడాకారుడు ఆ పంచాయతీలోనే ఆడాలని టీం సభ్యులు తప్పనిసరిగా ఆదార్‌కార్డులు తీసుకరావాలని చెప్పారు క్రీడాకారులకు ఉచిత బోజన వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధమ బహుమతి రూ. 25116, ద్వితీయ బహుమతి రూ. 20116లు, తృతీయ బహుమతి రూ 15116లతోపాటు 4,5,6,7,8 స్థానాలు పొందిన జట్లకు నగదు బహుమతి ఇవ్వబడుతుందని చెప్పారు. ఈ టోర్నమెంటును ప్రారంభించేందుకు రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభిస్తారని, ముఖ్యఅతిధిగా లావుడ్యా రాములునాయక్ పాల్గొంటారన్నారు. ఆ సక్తి గల యువకులు పోటీల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. మరింత సమాచారం కోసం 9866 136 178 నెంబర్‌లో సంప్రదించాలన్నారు ఈ కార్యక్రమంలో పూనెం భద్రమ్మ,పూనెం బాబు, వెంకటేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి వాటర్ ఫిల్టర్ వితరణ

**కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 4**



మండల పరిధిలోని వెంకటియాతండాలోగల గిద్దెవారి గూడెం- 2 అంగన్వాడీ కేంద్రానికి శనివారం వాటర్ ఫిల్టర్‌ను వితరణగా వాంకుడోతు కృష్ణ దంపతులు అందజేసారు. వాంకుడోతు కృష్ణ కుమారుడు యశ్వంత్ పుట్టినరోజు సందర్బంగా చిన్నారులకు స్వచ్ఛమైన నీరు అందించే క్రమంలో వాటర్ ఫిల్టర్‌ను అందజేస్తున్నట్లు చెప్పారు ఈ కార యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జర్పల శాంతి, అన్నమ్మ, ఆయా సింగమ్మ, ఆశ కార్యకర్త రాధ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దోసపాటి మధుహాసిని కోలువాలని పూజలు



**వైరా, ఫిబ్రవరి04,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ 5వ వార్డులో నివాసం ఉంటున్న దోసపాటి రవి కూతురు దోసపాటి మధుహాసిని ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో కిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతుంది. మధుహాసిని ఆరోగ్యం త్వరగా కోల్కొని ఇంటికి రావాలని కోరుకుంటూ శనివారం వైరాలో షిరిడిసాయి మందిరం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున్‌రావు, దొంతెబోయిన గోపి, పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ, మేదరమెట్ల ప్రదీప్, అక్కిశెట్టి రవితేజ, యండ్రాతి గోపాలరావు, కొమ్ము సైదులు, రాయల జగదీస్, రాయల వాసు తదితరులు పాల్గొన్నారు.


## చందప్రోస్‌కి నివాళులు అర్పించిన మదన్‌లాల్



**వైరా, ఫిబ్రవరి04,ప్రభాతవార్త:**

వైరాలో ఎన్‌వివిస్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సింగు చంద్రహాస్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ చంద్రహాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చంద్రబోస్ తల్లిదండ్రులను మదన్‌లాల్ పరామర్శించారు. ఇటీవల అబుదాబిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగు చంద్రహాస్ మరణించాడు. నివాళులు అర్పించిన వారిలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీతప్రసాద్, నల్లబోలు వెంకటరెడినడ, దొంతెబోయిన గోపియాదవ్, వల్లెపు రాము తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం



**వైరా, ఫిబ్రవరి04,ప్రభాతవార్త:**

వైరా చెరువు గట్టు అలుగుల వదనద పురాతన దాసాంజనేయ స్వామి ఆలయంలో రూ.5లక్షలతో మరమ్మత్తులు చేశారు. మాగ పౌర్ణమి సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు చావా శ్రీనివాసరావు, కార్యనిర్వాహకులు చింతనిప్పు వెంకటేశ్వరరావు, వూరుకొండ వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 7.30 గంటలకు పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర పూజ కార్యక్రమాలు ఉదయం 9గంటలకు శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఉదయం 10.30 గంటలకు హనుమాన్ చాలీసా భజన కార్యక్రమం ఉంటుందని దాసాంజనేయస్వామి ఆలయంలో మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. వైరా చెరువు గట్టు అలుగుల వదనద కొలువుతీరిన పురాతన స్వామి దేవాలయాన్ని పూర్తిగా మరమ్మత్తులతో నిర్మించి కమిటీ తరపున విరాళాలతో తీర్చిదిద్దామని తెలిపారు. అర్చకులు ఆదిత్యాశర్మ ఆధ్వర్యంలో దేవాలయంలో అష్టోత్తర పూజలు పంచామృత అభిషేకాలు నిర్వహిస్తున్నామని కావున పట్టణ పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దాసాంజనేయ స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

## శ్రీనివాసరావుకు నివాళులు అర్పించిన మదన్‌లాల్



**వైరా, ఫిబ్రవరి04,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు గ్రామంలో కౌన్సిలర్ ధనేయుల వేణు తండ్రి ధనేకుల శ్రీనివాసరావు మరణించిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అక్కడికి వెళ్లి ధనేకుల శ్రీనివాసరావు భౌతికఖాయం వదనద పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కౌన్సిలర్ ధనేకుల వేణు మదన్‌లాల్ పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, నల్లబోలు వెంకటరెడినడ, దొంతెబోయిన గోపియాదవ్, వల్లెపు రాము తదితరులు పాల్గొన్నారు.

## పండిట్, పీఈటీలకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలి

**కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

పండిట్, పీఈటీలకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి వి.శ్యాంసుందర్, రాష్ట్ర కౌన్సిలర్ వై.పద్మలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సంఘ సమావేశంలో వారు ప్రసంగించారు.ఉపాధ్యాయ పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం బదిలీలు, ప్రమోషన్లు నిర్వహిస్తుందని అన్నారు.అదే విధంగా ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు... వెంటనే పండిట్, పీఈటీలకు ప్రమోషన్లు ఇవ్వాలని, 10,000 ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులను కూడా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.




## సమస్యను పరిష్కరించాలని మైన్స్ అధికారులకు వినతి



**కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 4**

సింగరేణి మండలం మాదారం పంచాయతీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం మైన్స్ అధికారులకు మాదారం ఎంపిటిసి, బాగం రూపా నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ వెంకట అప్పారావులు వినతిపత్రం అందజేసారు. మాదారం విశాఖ పట్నం స్టీల్ ప్లాంటు అనుబంధ సంస్థ అయిన మాదారం డోలమైట్ యాజమాన్యం మైన్స్ రహదారి నుండి మాదారంకు వచ్చే రహదారి పక్కన గల వీధి లైట్లను రహదారివైపు మార్చాలని, మాదారం నుండి బట్టుతండా వెళ్లే రహదారిలో గ్రావెల్ ఏర్పాటుచేయాలని మైన్స్ అధికారులను కోరారు. మాదారం నుండి మంగలితండా వెళ్లే రహదారికి సంబందించి గ్రావెల్ ఏర్పాటుచేయాలని వినతిపత్రంలో కోరారు. ఎంపిటిసి మాట్లాడుతూ సమస్యలకు సంబందించి ఇటీవల మైన్స్ అధికారులు శివకుమార్, పర్స నల మేనేజర్ చిట్టిరాజులను కలసి పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారని త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్,బాగం నాగేశ్వరరావు, తన్నీరు శేఖర్, పాల్గొన్నారు

## ప్రహరీ పనులను ప్రారంభించిన సర్పంచ్

**కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 4**

బాగ్యనగర తండా ప్రాధమిక పాఠశాలలో శనివారం ప్రహరీ గోడ నిరా ్మణ పనులను భాగ్యనగర్ తండా సర్పంచ్ ఇస్లావత సుజాత బన్సీలాల్ ప్రారంభించారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద మంజూరైన రూ. 7లక్షల నిదులతో ప్రహరీగోడ నిర్మాణం పూర్తి చేయనున్నారు అదేవిధంగా పాఠశాలలో విద్యుత్ టాయిలెట్స్ మౌలిక సదుపాయాల కల్పనకు సంబందించి పనులు కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు మన ఊరు బడి కింద చేపట్టిన పనులలో త్వరిత గతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఇస్లావత బన్సీలాల ,రాంకిషోర్‌నాయక్, పాల్గొన్నారు

## డ్రైనేజీ పక్కన తొలగింపుల ప్రక్రియ ప్రారంభం



**కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 4**


కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో డ్రైన్ల పక్కన రహదారిపై తాత్కాలికంగా ఏర్పాటుచేసిన పరదాలు, చిరుదుకాణాలను తొలగించే ప్రక్రియ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఇటీవల డ్రైయిన్‌కు సంబందించి పూడిక ఆక్రమణ తొలగింపు ప్రక్రియ చేపట్టిన విషయం విదితమే. అయితే పలువురు మరల రహదారిపైకి తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటుచేసుకోవడంతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. ఈ క్రమంలో ఇటీవల పంచాయతీ వాటిని తొలగించాలని చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు ఈ క్రమంలో ఎంపిడివో, పంచాయతీ కార్యదర్శి కారేపల్లి ఎస్ఐ రామారావు సిబ్బంది వాటిని తొలగించే ప్రక్రియ చేపట్టారు, రహదారులపైకి డ్రెయినేజి దాటి రావద్దని రహదారికి పక్కన గల వ్యాపారులకు తెలిపారు.

# వారాబంధితో ఎండిపోతున్న మెట్ట, మాగాణి పంటలు

## కరెంట్ కష్టాలు...

కల్లూరు, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

కల్లూరు మండలంలో చెరువులు, కుంటలు సాగర్ ఆయకట్టు పరిధిలో 47 వేల ఎకరాలలో మెట్ట, మాగాణి పంటలు సాగర్ ఆయకట్టు పరిధిలోని మండలంలో సాగర్ ఆయకట్టు పరిధిలో 18 వేల ఎకరాల్లో కేవలం ఒక్క వరి పంట మాత్రమే కొనసాగిస్తున్నారు. సాగర్ ఆయకట్టు చివరి భూములలో సాగు నీరందక వారాబంధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని 47 వేల ఎకరాలలో పంటను కొనసాగిస్తుండగా 21 వేల మంది రైతులు మెట్ట



మాగాణి పంటలు కొనసాగిస్తుండగా వాటిల్లో త్రిఫేస్ అప్రకటిత విద్యుత్ కోత వారాబంధితో మెట్ట భాగాన్ని పంటలు నెర్రలు బారి ఎండిపోతున్నవి. దీని వలన దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడి తగ్గే ప్రమాదం ఉంది. దీని వలన ఒక్కో ఎకరానికి సుమారుగా రూ.25 వేలు పెట్టుబడితో వరి పంటను రైతులు కొనసాగిస్తున్నారు. మరో వైపు మెట్ట పంటలైన మిర్చి, మినుము, పెసర, మొక్కజొన్న ఇవి ఎకరాకు రూ. 50 వేలు పెట్టుబడితో సాగు కొనసాగిస్తున్నారు. ఇవి అప్రకటిత విద్యుత్ కోతలతో నెర్రలు బారి ఎరుపుగా మారి ఎండిపోతున్నవి. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర, లోకవరం, మర్లపాడు, తెలగవరం, తాళ్ళూరు వెంకటాపురం, పెద్దకోరుకొండి, చిన్నకోరుకొండి తదితర గ్రామాలలో పంటలు ఎండిపోతున్నవి. త్రీఫేస్ విద్యుత్ నిరంతరం సరఫరా చేసి, వారాబంధి పద్ధతిని ఎత్తివేసి నిరంతరం సాగర్ నీరు అందించి పంటలను రక్షించుకునేందుకు సహకరించాలని రైతులు ప్రభుత్వాన్ని అధికారులను మొరపెట్టుకుంటూ కోరుతున్నారు.

## ఏఐటియూసి పోరాటాల ఫలితమే
## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంపు

కల్లూరు, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

ఏఐటియూసి చేసిన దశల వారి, సుదీర్ఘ పోరాటాల ఫలితమే ప్రభుత్వం జీవో నెంబర్ 8ను విడుదల చేసిందని ఏఐటియూసి జిల్లా వర్కర్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ తెలిపారు. కల్లూరులోని ఏఐటియూసి ముఖ్యుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ 2022 మార్చి 15న అసెంబ్లిలో మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం వెయ్యి రూపాయలకు, అదనంగా మరో రెండు వేల పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ముఖ్యమంత్రి ప్రకటన



చేశారని ప్రకటించిన వేతనాన్ని వేతనానికి సంబంధించిన విడుదల జీవో విడుదల చేయకపోవడంతో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్‌లను కలిసి అనేక దఫాలుగా వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పోరాటాల ఫలితంగానే శనివారం జీవో నెం. 8ను విడుదల చేసిందన్నారు. అలాగే ఏరియర్స్ కూడా చెల్లించాలని, భవిష్యత్తులో కార్మికుల హక్కుల కోసం ఏఐటియూసి పోరాటాలు చేస్తుందన్నారు. జీవో విడుదల చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా ఏఐటియూసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు, కార్మిక సంఘం నాయకులు దామాల దయాకర్‌రావు, కొత్తపల్లి వెంకట నారాయణ, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై న్యాయవిజ్ఞాన సదస్సు

జనగామ టౌన్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.శైలజ ఆదేశానుసారం జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి పి.ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఆస్పత్రిలో క్యాన్సర్‌పై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ రాకుండా నివారణ, క్యాన్సర్ బాధితులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియచేశారు. నివారణలో భాగంగా సిగరెట్, గుట్కా, మాదకద్రవ్యాలకు, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.సుగుణాకర్‌రాజు



ఆస్పత్రిలో క్యాన్సర్ వైద్యంగురించి, సేవల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు డాక్టర్లు, చీఫ్ లీగల్ ఎడ్ డిఫెన్స్ మంచాల రవీందర్, ఎంఎస్ ఇట్టబోయిన జ్యోత్స్న, రాగల్ల శ్రీహరి, పారలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్‌లో జిల్లా జడ్జి, జిల్లా కార్యదర్శి న్యాయవాదులతో లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం గురించి సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## పసిపిల్లలకు పౌష్టికాహారం అందించాలి



స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :

పోషణ అభియాన్‌లో భాగంగా పోషణ మాసాన్ని పురస్కరిం చుకుని మండలంలోని శివునిపల్లి గ్రామంలో ఐదవ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ గుర్రం సరోజ ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఈవో చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నపిల్లలకు అన్నప్రాసన చేశారు. నాణ్యమైన ఆహారాన్ని తల్లులు బిడ్డలకు అందించాలన్నారు. పిల్లలకు అన్నిరకాల పోషకాలు అందుతున్నాయా చూసుకోవాలని, కొంచెం కొంచెం ఆహారాన్ని ఎక్కువసార్లు అందించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్ మాట్లాడుతూ బిడ్డకు పుట్టినప్పటి నుంచి ఆరునెలల వరకు తల్లిపాలు ఎంతోప్రాముఖ్యమో ఏడోనెల పడగానే అనుబంధ ఆహారం పెట్టడమే అంతే ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యుడు కుసుమ నవీన్, హెల్పర్ గుర్రం యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శివశ్రీ డా.పండరి శివశంకర్‌శాస్త్రీకి భారతీయ సేవారత్న అవార్డు



బచ్చన్నపేట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :

కొడ్వటూరు సిద్దుల గుట్టకు చెందిన త్రిస్వర్ణ కంకణదారులు శివశ్రీ డాక్టర్ పండరి శివశంకర్ శాస్త్రీ స్ఫూరినత సర్వీస్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శివశ్రీ డాక్టర్ పండి శివశంకర్ శాస్త్రీకి భారతీయ సేవారత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ రామకృష్ణగౌడ్, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఆఫ్ ఇండియా చైర్మన్ ఆకుల రమేష్ సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ఎస్‌పి సబ్ డివిజన్ లస్కర్ మృతి

కల్లూరు, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త



కల్లూరు ఎన్ఎస్‌పి సబ్ డివిజన్ 1 లస్కర్‌గా పనిచేస్తున్న సాయిని సతీష్ (44) కల్లూరులో గత రాత్రి రోడ్డు ప్రమాదానికి గురికావడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. అక్కడ వైద్యం పొందుతూ శనివారం సాయంత్రం మృతిచెందారు. సతీష్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. ఆయన మృతిపట్ల డిఈ రాజా రత్నాకర్, వెంకటేశ్వర్లు, ఈఈ లక్ష్మీనారాయణ, సిబ్బంది తదితరులు నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీస్‌ల దాడి

తల్లాడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

అన్నారుగూడెం గ్రామంలో బస్టాండ్ వెనుక ప్రాంతంలో పేకాట ఆడుతున్న స్థావరంపై శనివారం పోలీస్‌లు దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 5 చిన్న సెల్ ఫోన్లు, రూ. 2,550/-ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పి. సురేష్ తెలిపారు. ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

## నారపోగు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి



తల్లాడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులు నారపోగు సుదర్శన్ దశదిన కర్మ కార్యక్రమానికి ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్యపడొద్దని, కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంగల కృష్ణయ్య, శ్రీనివాసరావు, పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు నివాళులర్పించారు.

## మల్లిఖార్జునస్వామి ఆలయ పునర్నిర్మాణానికి పొంగులేటి విరాళం

తల్లాడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

పాత మిట్టపల్లి గ్రామంలో గల మల్లిఖార్జునస్వామి ఆలయం పునర్నిర్మాణం కొరకు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆలయ



చైర్మన్ చిత్తలూరి నరసింహారావుకు శనివారం రూ. 60 వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాగంటి కృష్ణయ్య, గణేశుల రవి, పోట్రు శ్రీనివాసరావు, ఎముకపాటి అప్పారావు, మాగంటి శ్రీను, మాగంటి వెంకటేశ్వర్లు, బానోత్ నరసింహారావు, ఎముకపాటి రమేష్, చిత్తలూరి రమేష్, ఇందోజు సత్యమూర్తి, ఇందోజు రమేష్, పఠాన్ బాజి, కోట బలరాం, కన్నెపోగు పిచ్చయ్య, మోహన్‌రావు, బూరుగు శ్రీను, కొండ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు కందాళ విజయమ్మ ఆర్ధిక సాయం



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలకు పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ శనివారం ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని 22గ్రామాల్లో 45మంది బాధిత కుటుంబాలకు రూ 10వేలు చొప్పున తమ సొంత నిధులతో ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. పాలేరు నియోజవకర్గంలో ఏ కుటుంబంలో ఆపద వచ్చిన వెంటనే స్పందించి వారిని అన్ని వేళలా ఆదుకుంటూ వస్తున్న మన ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి పేద ప్రజల పక్షపాతని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మండల అధ్యక్షులు బాషబోయిన వీరన్న, ఎంపీపీ మంగీలాల్ నాయక్, సర్పంచ్ దేవరం దేవేందర్‌రెడ్డి, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ దామకూరి రాజు, పిండిప్రోలు గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, చామకూరి వెంకట్, చామకూరి కిరణ్, నాతి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# గోపాలమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోండి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** గోపాలమిత్రల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాజేశ్వరపురం ప్రభుత్వ పశువైద్యశాల వైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి వెల్లడించారు. ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న పశువైద్య శిభిరాలను వినియోగించుకుని రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆయన చెప్పారు. శనివారం మూటాపురం

గ్రామం నందు ఏర్పాటు చేసిన గోపాలమిత్రల పశువైద్య శిభిరంను ఆయన ప్రారంభించారు. ఈ శిభిరంలో 52 పశువులకు గర్భధారణ చికిత్సలు చేసారు. అలాగే, 28 దూడలకు నట్టల మందును పంపిణీ చేసారు. అంతేకాక 100 గొర్రెలు, మేకలకు వైద్యం చేసారు. పశువైద్యశాఖ నుంచి ఉచితంగా మందులను పంపిణీ చేసారు. ఈ శిభిరంలో 23 ఆడ దూడలకు బ్రూసెల్ల టీకాలు వేసారు. బ్రూసెల్లా రోగం నుంచి రక్షణ పొందేందుకు ప్రతి ఆడ దూడకు ఈ టీకా వేయాలని పశు వైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ శంకరయ్య, గోపాలమిత్రలు నరేష్ , తాజ్‌పాషా, పాండురంగయ్య, నాగరాజు, రైతులు బెల్లం వేణు, చావా జగన్, చావా ప్రవీణ్, ఏటూరి శ్రీనివాసరావు, మాళోతు రామారావు, పెద్దినేని రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** తాము చదువుకున్న ప్రభుత్వ కళాశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు భాగస్వామ్యం కావాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. కళాశాల ప్రిన్స్‌పాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ నేలకొండపల్లి నందు 2008లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడిందని ఆమె చెప్పారు. ప్రస్తుతం రూ.12 కోట్లతో ప్రభుత్వం కళాశాల పక్కా భవనాలను నిర్మించిందని ఆమె అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరుగా వసతిగృహాలు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆమె చెప్పారు. ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్య అందుతుందని ఆమె చెప్పారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థులకు అడ్మిషన్‌లతో పాటు కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీ అధ్యక్షులుగా ఎస్.అనిత, ప్రధాన కార్యదర్శిగా వి.ఎల్లయ్య, కోశాధికారిగా ఎన్.నరేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, అధ్యాపకులు సిహెచ్.శ్రీనివాస్, వి.వి జానకిరామారావు, బి.నాగేశ్వరరావు, అనిత, కోటమ్మ, కవిత, కే.శ్రీనివాస్, ఆర్.వెంకట్రాజం, ఎస్ఎం రఫీ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# తలసేమియా రోగులకు రక్తదానం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయడు తుమ్మల యుగంధర్ జన్మదినోత్సవంను పురస్కరించుకుని శనివారం పభుత్వ హస్పిటల్ నందు తుమ్మల యువసేన నాయకుడు కొమ్ముూరి నరేష్ ఆధ్వర్యంలో తుమ్మల అభిమానులు, బిఆర్ఎస్ నాయకులు తలసేమియా వ్యాధితో భాదపడుతున్న రోగులకు రక్తదానం చేసారు. అంతకు ముందు యుగందర్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్‌కట్ చేసి అందరికి పంచారు. రక్తదానం చేసిన వారందరికి సరిఫికెట్లను అందచేసారు. ఈ కార్యక్రమంలో తుమ్మల అభిమానులు, బిఆర్ఎస్ పార్టీనాయకులు వెన్నపూసల సీతారాములు, గెల్లా జగన్‌మోహన్‌రావు, కడియాల శ్రీనివాసరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్యా, కొమ్ముూరి నరేష్, కాసాని నాగేశ్వరరావు, సూర్యకుమార్, మంకెన వెంకటేశ్వరరావు, కడియాల నరేష్, గండు మహేష్, సాగి నగేష్, విజయబాబు, రఘునాయకః పాల్గొన్నారు.

# ఎస్సీ కుటుంబాలకు పెరటి కోళ్ల పంపిణీ



## జెడ్పీటీసి బండి వెంకట్ రెడ్డి

**కురవి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:** మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామంలో గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ సహాయ సహకారాలతో పశు సంవర్ధక శాఖ తరపున ఎస్సీ లబ్ధిదారులకు పెరటి కోళ్లను, దాణా, పరికరాలను గ్రామ సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ అధ్యక్షతన జెడ్పీటీసి బండి వెంకట్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి సుధాకర్, మండల పశు వైద్యాధికారులు రాంచందర్, రాజేష్, ఎంపీటీసి గుగులోతు జ్యోతి, కో ఆప్షన్ మెంబర్ యాకూబి, రంజాన్, వార్డు సభ్యులు రాంబాబు, భవాని, వెంకట లక్ష్మి, జాఫర్, రాజు, వసంత, కార్యదర్శి రాము, బిఆర్ఎస్ నాయకులు బండి లక్ష్మారెడ్డి, నెహ్రూనాయక్, అనిల్ రెడ్డి, వెంకన్న, రమేష్, యూత్ సభ్యులు లక్ష్మణ్, విజయ్, నగేష్, సాధిక్, సంతోష్, లోకేష్, పాల్గొన్నారు.

# టిసిసి హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో లభ్యం

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, 04,** ఈ నెల 11 నుండి 14వ తేది వరకు జరగనున్న టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టిసిసి) పరీక్షల హాల్‌టికెట్లు వెబ్‌సైట్లో పొందుపర్చినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి. రామారావు శ తెలిపారు. డ్రాయింగ్ లోయర్, హయ్యర్, టైలరింగ్ లోయర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.




# పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ



**ముదిగొండ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంపై శనివారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులుగా వీడీవి అశోక్‌కుమార్, ఖమ్మం రూరల్ కె శ్రీదేవి, ఎంపీవో తల్లాడ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి గ్రామ పంచాయితీలో అన్ని ప్రభుత్వ శాఖలకు సంబందించిన గ్రామ, మండల స్దాయి అధికారులతో గ్రామ సభ నిర్వహించి వారి శాఖలకు సంబందించి నిధుల వివరాలు శాఖల వారీగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సామినేని హరిప్రసాద్‌లు మాట్లాడుతూ.... గ్రామాలలో అభివృద్ధి కొరకు ప్రభుత్వ ఆదేశాలను ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిధులకు తెలియపరుస్తూ వారి సహకారంతో గ్రామాలను అన్ని విధాలుగా ముందుకు తీసుకువెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల ఎంపీడీవో డి శ్రీనివాసరావు, ఎంపీవో పి సూర్యనారాయణ, మండల ఇంజనీరింగ్‌అధికారి బి వెంకటకృష్ణ, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారి విజయరాజు, ఉపాధి హామీ పథకం ఏపీవో అజయ్‌కుమార్, ముదిగొండ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పి అవోక్, స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారులు , పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి యూరియా కొరతను నివారించాలని ఆయన డిమాండ్ చేసారు. శనివారం చెరువుమాధారం గ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత స్వగృహం నందు కాంగ్రేస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్ధ విధానాల వలన రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. గ్రామాలలోని సహకార సంఘాలకు సరిపడా యూరియాను ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో రైతులు ప్రయివేట్ ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం విధిస్తున్న అప్రకటిత విద్యుత్ కోత వలన రైతులు వేసిన పంటలు ఎండి పోతున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ నాయకులు ఈవూరి శ్రీనివాసరెడ్డి, సూరేపల్లి రవి, వేణు పాల్గొన్నారు.

# లింగమంతుల జాతరను విజయవంతం చేయండి

**కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: s** మండలం పండితాపురం లో లింగమంతుల స్వామి జాతరను ఆదివారం నిర్వహించనున్నట్లు అఖిల భారత యాదవ్ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ భారీ ఎత్తున జాతర జరుగుతుందని, జాతరలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మొక్కులు కూడా తీర్చుకుంటారని తెలిపారు. ప్రతి ఏడాది సీతబంధం వాగు వద్ద లింగమంతుల జాతరను ఘనంగా నిర్వహించ బడుతుందని, భారీగా యదవులు, యాదవ సోదరీమణులు బోనాలతో, వాయిద్యాలతో ఊరేగింపుగా పాల్గొంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ జాతర కార్యక్రమంలో పాల్గొనాలని మల్లిబాబు యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో కొండాయిగూడెం మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లిఖార్జున్ యాదవ్, చింతల పెద్ద వెంకయ్యా, చింతల వెంకటేశ్వర్లు, అరవ లాలు కృష్ణ, అరిపిన్ని అశోక్, మేకల మహేష్‌బాబు, యాదవ సంఘం మండల నాయకులు అల్లిక బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థలాల క్రమబద్ధీకరణకు అవకాశం



**లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్**

ఖమ్మం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : ప్రభుత్వ ఉత్తర్వు నెం. 58,59 ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో నివాస, కమర్షియల్ స్థలాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగపర్చుకొని పట్టాలు పొందేలా అవగాహనపర్చి చెల్లింపులు చేసేలా తహశీల్దార్ ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం పేర్కొన్నారు. సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ సమావేశ మందిరంలో ఆర్డిఓలు, తహశీల్దార్లు, ఆర్ఐలతో దరఖాస్తులదారుల నుండి చెల్లింపులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రస్తుతం ఉన్న మార్కెట్ వాల్యు ప్రకారం అతి తక్కువ ధరను నిర్ణయించి పట్టా అందించడం జరుగుతుందనే విషయాన్ని దరఖాస్తు దారునికి తెలియజేసి వెంటనే చెల్లింపులు చేసే విధంగా సంబంధిత మండల తహశీల్దార్లు, ఆర్డీఓలు ప్రత్యేక శ్రద్ధ కనబ ర్చాలని కలెక్టర్ తెలిపారు. జీవో 58కు సంబం ధించి పట్టాలను డౌన్‌లోడ్ చేసుకొని సిద్ధంగా ఉంచాలన్నారు. రెగ్యులరైజ్ చేసుకోవడం ద్వారా పొందే అవకాశం ఉంటుందన్నారు. దీనికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా రూ. 25వేలు దరఖాస్తులు అందాయని, ప్రతి మండలానికి బృందాలను కేటాయించడం జరిగిందని, ఇట్టి అధికారులు బృందం సహకారంతో దరఖాస్తు దారుని నుండి ఫిబ్రవరి 20వ తేదీలోపు పైకం సింగిల్ పేమెంట్‌లో మొత్తం చెల్లించేలా, కనీసం మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ పైకం చెల్లించేలా చొరవచూపాలన్నారు. బృందం సభ్యులు ప్రతి దరఖాస్తు దారున్ని ఇంటికి వెళ్ళి చెల్లింపులు చేసేలా చూడాలన్నారు. ఏ రోజుకు ఆ రోజు నివేదిక సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. చెల్లింపులపై ప్రతివారం సమీక్షించడం జరుగు తుందన్నారు. ప్రతి మండలంలో కనీసం 10 దరఖాస్తులతో పూర్తి మొత్తం చెల్లించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవిన్యు అధికారి శిరీష, ఖమ్మం, కల్లూరు రెవిన్యూ డీవిజన్ అధికారులు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, కలెక్టరేట్ ఏపీ మదన్ గోపాల్, సంబంధిత తహశీల్దార్,. ఆర్ఐ పాల్గొన్నారు.





## జీవో నెం. 58,59 దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకోవాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు**

ఖమ్మం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 59,59 క్రింద వచ్చిన దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకోవాల్సింగిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను శనివారం ఆదేశించారు. హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జీవో నెం. 58,59పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జీవో నెం. 58,59 క్రింద వచ్చిన దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ జిల్లాలో అందిన దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మధుసూదన్, జిల్లా రెవి న్యూ అధికారి శిరీష, ఖమ్మం కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారులు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, కలెక్టరేట్ ఏవో మదన్‌గోపాల్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ శైలజ, సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## నేరగాళ్ళపై ఉపయోగించే ప్రివెంటీవ్ డిటెన్షన్ యాక్ట్ పకడ్బందీగా అమలు చేయాలి

**రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ అధికారులకు ఆదేశాలు**



ఖమ్మం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : నేరగాళ్ళపై ఉపయోగించే ప్రివెంటీవ్ డిటెన్షన్ యాక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ శనివారం పేర్కొన్నారు. నేర సమీక్ష సమావేశంలో భాగంగా హైదరాబాదు డీజీపీ కార్యాలయం నుంచి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో పోలీస్ ఉన్నతాధికారులు జిల్లాల పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఖమ్మం నుండి పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... నేరాలు ప్రవృత్తిగా మార్చుకొని నేరాలకు పాల్పడే నింధితులు చట్టం నుంచి తప్పించుకోకుండా పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని అన్నారు. నేర నిరూపణలో సాంకేతికను సమర్థవంతంగా వాడుకుంటూ నేర నిరూపణకు అవసరమైన భౌతిక సాక్ష్యాలను, ఆధారాలను సేకరించడం, కోర్టు మానిటరింగ్, సిస్టమ్ ద్వారా పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సమన్వయం చేసుకుంటూ సాక్షాలను సకాలంలో న్యాస్థానంలో ప్రవేశపెట్టి నింధితులకు శిక్ష పడేలా చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఏకీకృత సేవలను విస్తరింపచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ డీసీపీ లా, ఆర్డర్ సుభాష్చంద్రబోస్, అడిషన్ డీసీపీ ఎఆర్ కుమారస్వామి, ఏసీపీలు గణేష్, రామోజి రమేష్, ప్రసన్నకుమార్, రెహమాన్, ఏవో అక్తరూనీసాబేగంలు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, ఫిబ్రవరి 4 – ప్రభాతవార్త: ఈవీఎం ఎన్నికల గోదాం వద్ద పటిష్ట పర్యవేక్షణ నిఘా కొనసాగించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి దురిశెట్టి అనుదీప్ అన్నారు. శనివారం పాత కలెక్టరేట్ ప్రాంగణంలోని వీవీప్యాట్, ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలో గోదాంకు వేసిన తాళం సీలును పరిశీలించారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం గోదాం తనిఖీ రిజిష్టర్‌లో సంతకం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఈవీఎం గోదాంలో రక్షణ ఏర్పాట్లను తనిఖీ చేసి నివేదిక పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా, సిబ్బంది నవీన్‌లు పాల్గొన్నారు.

# పోడు భూముల పట్టాల పంపిణీ విషయంలో జాప్యమెందుకు?

**-జీవో నెంబర్ 45ను రద్దు చేయాలి**

**-సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి**

**-నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీ సాక్షిగా గళమెత్తిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య**



భద్రాచలం ప్రభాతవార్త: పోడు భూములకు పట్టాలి ఇస్తామని అమాయక గిరిజనులను మోసం చేస్తూ వారి దగ్గర హడావిడిగా దరఖాస్తులు స్వీకరించి ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా పోడు భూముల పట్టాల విషయంలో జాప్యం చేస్తున్న ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకుని పోడుభూములకు పట్టాలు అర్హులైన అందరు గిరిజనులకు ఇప్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర రాజధానిలో శనివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఎంతో ప్రాశస్త్యం కలిగిన భద్రాచలం పట్టణాన్ని మూడు ముక్కలుగా విభజిస్తూ మూడు గ్రామ పంచాయతీల విభజనకై ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 45 వెంటనే రద్దు చేయాలని, వెంటనే భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులలో భాగంగా ల్యాండ్ ఎక్విజైషన్ ప్రాసెస్‌లో భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ఎంతో సారవంతమైన భూములను రైతులు దగ్గర నుంచి బలవంతంగా తీసుకుని నిర్మాణ పనులు జరుపు తున్నారని కనీసం ఎకరానికి రూ.30లక్షలు ఎక్స్‌గ్రేషియాను ప్రకటించి రైతులకు వెంటనే అందజేయాలని వారిచే ఎనిమిది లక్షలు ఎటు రైతులకు సరిపోక ఇటు భూములు పోయి వ్యవసాయం లేక రోడ్డున పడే పరిస్థితులు దాపురించిదని,కావున ప్రభుత్వం సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.30లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని కోరారు.

## సీనియర్ అసిస్టెంట్ పై సస్పెండ్ వేటు వేసిన ఎంపీడీవో

పినపాక ప్రభాతవార్త: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె.మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూన్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు శనివారం తెలియజేశారు. కార్యాలయ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా ఎంపీడీవోకు ఎలాంటి సమాచారం తెలవకుండా విధులకు గైర్హాజరు అవుతూ అత్యవసర సమయంలో సైతం చరవానిలో సైతం స్పందించకపోవడం, ఫిబ్రవరి 3 తేదీన ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఎంపీటీసీలకు, సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు పంపకుండా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమావేశమునకు సంబంధించిన తీర్మానాన్ని స్వ యంగా వ్రాయుటచేవారని అన్నారు. ఎంపీడీఓ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పలుమార్లు కించ పరుస్తూ ఎంపీడీఓ విదులకు సైతం ఆటంకం కల్గించే విధంగా ప్రవర్తించినందుకు గాను, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై జారీ చేసిన నోటీసులు అందుకోకపోగా సంజాయిషీ ఇవ్వక పోవుట గురించి, అదేవిధంగా మండల ప్రజలు వారి పని అవసరా నిమిత్తం కార్యాలయనకు వచ్చినపుడు వారితో దురుసుగా ప్రవర్తించున్నారన్నారు. పై కారణాలతో సీనియర్ అసిస్టెంట్ మోహన్‌రెడ్డిని విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో తెలియజేశారు.